

# మనం

## ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శనివారం | 10 | జూన్ | 2023 | పేజీలు : 11


## లక్ష మందితో అమిత్ షా బహిరంగ సభ

### –సర్దార్ పటేల్, డిగ్రీ కాలేజీ మైదానాలను పరిశీలించిన బండి సంజయ్

### సభ సక్సెస్ ద్వారా ఖమ్మంలో బీజేపీ దమ్మెంతో చూపిస్తామని వెల్లడి

**ఖమ్మం, జూన్ 9(మనం బ్యూరో) :** ఈనెల 15న కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఖమ్మం వస్తున్న నేపథ్యంలో కనీవినీ ఎరగని రీతిలో భారీ బహిరంగ సభను నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ నిర్ణయించారు. అందులో భాగంగా లక్ష మందికి తగ్గకుండా జన సమీకరణ చేసేందుకు సిద్ధమయ్యారు. అందుకోసం బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తదితరులతో కలిసి స్థానిక సర్దార్ పటేల్ గ్రౌండ్ తోపాటు ఆ పక్కనే ఉన్న ఎస్ఆర్ అండ్ 2లో..



# నిరుపేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు

### రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



**ఖమ్మం, జూన్ 9(మనం బ్యూరో)** :తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి గతంలో ఎన్నడూ లేని విధంగా పేద నిరుపేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. తెలంగాణ సంక్షేమ సంబురాల్లో భాగంగా ఖమ్మం నగరం దోరేపల్లి ఫంక్షన్ హాల్లో శుక్రవారం లబ్దిదారులతో ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొని కార్యక్రమంలో మంత్రి ప్రభుత్వ ఉత్వర్వునెం.58, 59 క్రింద రఘునాధపాలెం మండలం 2, నగరపాలక సంస్థ పరిధి 28,30, 31, 32, 34, 46, 48 డివిజన్లకు చెందిన లబ్దిదారులకు 148 పట్టాలు, ఆసరా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి ఇళ్ళు, ఇండ్ల స్థలాల పట్టాలను అందించామన్నారు. 2 వేల మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు అందించినట్లు తెలిపారు. దశాబ్ది ఉత్సవాలు పూర్తయిన వెంటనే స్వంత స్థలం కలిగిన వారికి స్వంత ఇళ్లు నిర్మించుకునేందుకు 3 లక్షల రూపాయలను అందించే ప్రక్రియను త్వరలోనే రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో మరో 11 వందల మంది దళిత కుటుంబాలకు దళితబంధు లబ్ధి చేకూర్చడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రజకులు ఇస్త్రీ షాపులకు, నాయి బ్రాహ్మణులకు సెలూన్లకు 250 యూనిట్ల వరకు ఉచితంగా 2లో..

# కాంగ్రెస్‌లోకే పొంగులేటి

**అనుచరుల భేటిలో ఇండికేషన్**

**హైదరాబాద్‌లో ప్రకటిస్తానని వెల్లడి**

**12న అధికారికంగా ప్రకటించే ఛాన్స్**



**ఖమ్మం, జూన్ 9(మనం బ్యూరో) :** కాంగ్రెస్‌లోకి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేరనున్నారు. ఈ మేరకు ఖమ్మంలో శుక్రవారం జరిగిన ప్రధాన అనుచరుల సమావేశలో ఆయన ఇండికేషన్ ఇచ్చేశారు. తొలుత సభలో మాట్లాడిన వారంతా కాంగ్రెస్‌లో చేరడం వల్ల ప్రయోజనం ఉంటుందని చెప్పారు. అనుచరుల ఆకాంక్షల మేరకు తన నిర్ణయం ఉంటుందని చెప్పారు. పరోక్షంగా కాంగ్రెస్‌లోనే చేరుతున్నట్లు ప్రకటించి అనుచరులను ఉత్సాహ పరిచారు.

ఐదు నెలలుగా పొంగులేటి ఏ పార్టీలో చేరతారనే ఊహాగానాలకు దాదాపు తెరపడినట్లయింది. ఖమ్మంలో తన ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ప్రధాన అనుచరులతో సమావేశమయ్యారు. అందరి ప్రసంగాలు ఓపికగా విన్న పొంగులేటి చివరకు మాట్లాడారు. తనను గెలిచేసిన వాళ్లు, చిన్న చూపు చూసిన వాళ్లు, వ్యక్తిగతంగా మాటల దాడి చేసిన వాళ్లు ఎంతో మంది ఉన్నారని, వారి విమర్శలను చిరునవ్వుతో స్వీకరించానని తెలిపారు. ప్రజాభీష్టం మేరకే తన నిర్ణయం ఉంటుందని అభిమానుల హర్షద్వానాల మధ్య ప్రకటించారు. కార్యకర్తలను ఉత్సాహ పరిచేలా పొంగులేటి ప్రసంగం సాగింది. తనను అర్థం చేసుకుని తన వెంట నడిచిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. సమావేశం అనంతరం మీడియాతో పొంగులేటి మాట్లాడారు. తాను ఏ పార్టీలో చేరేది హైదరాబాద్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి అధికారికంగా వెల్లడిస్తానని ప్రకటించారు. బీఆర్ఎస్ కు వడ్డీతో 2లో..

# కెసిఆర్ పాలనలో అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు

### ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, కలెక్టర్ అనుదీప్



**మణుగూరు, జూన్ 9 (మనం న్యూస్) :** కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలం లోని గుట్ట మల్లారం హనుమాన్ ఫంక్షన్ నందు జరిగిన తెలంగాణ సంక్షేమ సంబరాల వేడుకలలో కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌తో కలిసి రేగా కాంతారావు పాల్గొన్నారు. తొలుత వారికి పలు శాఖల ప్రభుత్వ అధికారులు ఘన స్వాగతం పలికార. అనంతరం వేదికపై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో రాజకీయాలకతీతంగా అందరికీ సంక్షేమ ఫలాలు అందించి అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు.గతంలో పేద కుటుంబాలు తమ ఆడపడుచులు పెళ్లిళ్ల చేయడానికి ఇబ్బందులు పడేవారని రాష్ట్ర ప్రభుత్వం వారిని ఆదుకునేందుకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాన్ని అమలు చేసిందని ఆయన అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నన్నాయన్నారు. ఆసరా పెన్షన్, రైతుల కోసం రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాలు అర్హులైన ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. దళిత బంధు పథకం కింద ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. మహిళలు బీడీ కార్మికులు నేత గీత కార్మికులకు ప్రభుత్వం నెలనెలా ఆసరా పింఛన్లు 2లో..

# పినపాకలో ఘోర రోడ్డు ప్రమాదం

### ముగ్గురు మృతి ✱ఇద్దరి పరిస్థితి విషమం

### మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

### --మృతుల్లో ఏడాదిన్నర పాప





**వైరా, జూన్ 09(మనం న్యూస్ ):** మండల పరిధిలోని స్టేజి పినపాక వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఖమ్మం నుంచి కల్లూరు వెళుతున్న కారును తల్లాడ నుంచి వైరా వైపు వస్తున్న లారీ అతివేగంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. మృతుల్లో ఏడాదిన్నర పాప కూడా ఉంది. పాపతో పాటు మరో ఇద్దరు వ్యక్తులు మరణించారు .మృతి చెందిన వారు కల్లూరు మండలం వాచా నాయక్ తండాకు చెందిన వారిగా వైరా పోలీసులు గుర్తించారు. బానోత్ బాబు కుటుంబ సభ్యులతో తన చిన్నారి అక్షరాభ్యాసం కోసం బాసర సరస్వతి దేవాలయానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఖమ్మం నుంచి కల్లూరు వెళుతుండగా ఈ ఘటన జరిగింది. మృతుల వివరాలు ఇలా ఉన్నాయి బానోత్ అంజలి(30),బానోత్ శ్రీవల్లి(1.1/2),అజ్మీర రాంబాబు (58). ఇదిలా ఉండగా వీరితో పాటు ప్రయాణిస్తున్న మరో ఇద్దరి పరిస్థితి విషమం ఉంది. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో కారు నుజ్జు నుజ్జు 2లో..

# కారేపల్లి మండలంలో మదన్ లాల్ పర్యటన



**కారేపల్లి రూరల్, జూన్9 (మనం న్యూస్) :** కారేపల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ శుక్రవారం పర్యటించారు. దుబ్బతండాలో అంగోత్ విద్యాసాగర్ రాధ దంపతుల కుమార్తె సిమ్రాన్ వివాహ వేడుకల్లో పాల్గని వధువరులను ఆశీర్వదించారు. తేజావత్ తోపాబూలక్ష్మి దంపతుల కుమారుడు వీరన్న వివాహ వేడుకల్లోపాల్గన్నారు. మాణిక్యారంలో దారావత్ భద్రబూకౌసల్య దంపతుల కుమారుడు సుధీర్‌బూనందిన వివాహ వేడుకలో పాల్గని వధు వరులకు శుభాకాంక్షలు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నానునగర్తండా సర్పంచ్ మాలోత్ రాంజీ చికిత్స అనంతరం నానునగర్తండాలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. సర్పంచ్ ఇంటికి వెళ్లి సర్పంచ్ రాంజీని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గ్రామాలలో పర్యటన సందర్భంగా గ్రామస్తులు సమస్యలను అడిగి తెలుసుకోని మంచి రోజులు వస్తాయంటూ వ్యాఖ్యానించారు. మాజీ ఎమ్మెల్యే వెంట రైతు బంధు జిల్లా సభ్యులు ఉన్నం వీరేందర్, మండల మాజీ రైతు బంధు కన్వీనర్ హన్మకొండ రమేష్, బీఆర్‌ఎస్ నాయకులు ఎస్కె.గౌసుద్దీన్, బానోత్ సంతోష్, దారావత్ వికాస్, భూక్యా శ్రీను, దారావత్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# చేతి, కుల వృత్తిదారులకు ఆర్థికసాయం

## వైరాలో అందచేసిన కలెక్టర్, ఎంఎల్ఏ



**వైరా, జూన్ 9(మనం న్యూస్):** కుల, చేతి వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా చేయూత నందించి బలోపేతం చేస్తుందని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబురాల్లో శుక్రవారం వైరా నియోజకవర్గంలో ఎన్.వి.ఎస్ గార్డెన్స్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనసభ్యులు రాములు నాయక్తో కలిసి లబ్ధిదారులకు రూ.1 లక్ష చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును అందించడం జరుగుతుందని తెలిపారు. వెనుకబడిన తరగతులకు చెందిన కుల, చేత వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి ఒక్కరూ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మీ పరిధిలోని మీ సేవా కేంద్రాల్లో ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు నేటి నుండి జూన్‌బూ20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు చేయాల్సింది ఒక్కటేనని కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము సమర్పించాల్సి ఉంటుందన్నారు. సర్టిఫికేట్లు లేని వారికొరకు ప్రత్యేకంగా తహశీల్దారు కార్యాలయాల్లో ఈ నెల 12 న స్పెషల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సర్టిఫికేట్లు అందించి అక్కడే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు తెలియజేసి వారితో దరఖాస్తు ఆన్లైన్ చేయించాలన్నారు. దీనితోపాటు ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నేడు 100 మంది లబ్ధిదారులకు పట్టాలు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 58 ఎకరాలను 2 వేల మందికి ఇళ్ళ పట్టాలు అందించడం జరుగుతుందన్నారు. గొర్రెల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న గొల్ల, కురుమలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గాను మొదటి విడతలో 16 వేల మంది గొల్ల కురుమలకు గొర్రెలను అందించడం జరిగిందన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మరో 16 వేల మంది లబ్ధిదారులకు గొర్రెల లభ్యతను బట్టి వచ్చే మూడు నెలల్లో గొర్రెలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నేడు 10 మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం పేదలందరిని ఆర్థికంగా బలోపేతం చేసి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నదని ఆయన తెలిపారు. శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాష్ట్రంలో పేదల అభ్యున్నతికి అవసరమైన పథకాలను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఆ దిశగా సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. అన్ని సామాజిక వర్గాల వారికి లబ్ది చేకూర్చడంతో పాటు కుల, చేతి వృత్తులపై ఆధార పడి జీవనం కొనసాగిస్తున్న వెనుకబడిన తరగతుల వారికి లక్ష రూపాయల ఆర్థిక చేయూతనందించి ఆసరాగా నిలుస్తున్నారని శాసనసభ్యులు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, మండలం స్పెషల్ ఆఫీసర్ జె.సత్యనారాయణ, బి సి వెల్ఫేర్ అధికారి జ్యోతి, తహసీల్దార్ అరుణ, ఎమ్ పి డి ఓ. శ్రీదేవి, మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు కొణిజర్ల తహసీల్దార్ సైదులు ,నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు, ఎంపిటీసీలు, కౌన్సిలర్లు, రెవెన్యూ, వైద్య, మున్సిపల్ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# లక్ష మందితో అమిత్ షా బహిరంగ సభ

(మొదటి పేజీ తరువాయి

బీజీఎన్నార్ మైదానాలను పరిశీలించారు. తొలుత పటేల్ గ్రౌండ్ లో సభ నిర్వహిస్తున్నట్లు చెప్పినప్పటికీ ఆ తరువాత బీజీఎన్నార్ మైదానం పరిశీలించాక ఆ మైదానంలోనే సభ నిర్వహించేందుకు మొగ్గు చూపారు. అమిత్ షా మొదటిసారి ఖమ్మం వస్తున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున జనం తరలివచ్చే అవకాశం ఉందని భావిస్తున్న బండి సంజయ్ కుమార్ సువిశాలమైన ఎస్ఆర్ అండ్ బీజీఎన్నార్ మైదానంలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. 'ఈ సందర్భంగా ఆయా మైదానాల పరిశీలన సందర్భంగా అక్కడే పిల్లలతో కలిసి కాసేపు ఫుట్ బాల్ ఆడారు. అనంతరం నడుచుకుంటూ రోడ్డు వద్దకు వచ్చి స్థానిక సునీల్ కేఫ్ లో కార్యకర్తలతో కలిసి ఛాయ్ తాగారు. ఈ సందర్భగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ ఈనెల 15న సాయంత్రం 4 గంటలకు ఖమ్మం డిగ్రీ కాలేజీ స్టేడియంలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహించబోతున్నాం. సభ ఏర్పాట్లను పరిశీలించడానికే ఇక్కడికి వచ్చాం. అన్నింటికీ అనుకూలమైన మైదానం. ఎట్టి పరిస్థితుల్లోనూ లక్షకు తగ్గకుండా జన సమీకరణ చేస్తాం.' ఖమ్మంలో బీజేపీ సత్తా, దమ్ము చూపడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉన్నాం. ఈరోజు జరిగిన సన్నాహక సమావేశంలో కార్యకర్తల జోష్ చూస్తే లక్ష మందిని మించి సభకు హాజరయ్యే అవకాశముంది.'ఖమ్మం ప్రజలు బీజేపీని ఆశీర్వదించాలని కోరుతున్నా. దేశం కోసం, దేశ రక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా జిల్లాకు వస్తున్న నేపథ్యంలో స్వచ్ఛందంగా తరలివచ్చి మద్దతు తెలపాలని కోరుతున్నా అన్నారు. బీజేపీ కార్యకర్తలంతా పోలింగ్ బూత్ ల వారీగా ప్రచారం చేయాలి. సభకు తీసుకురావాలి. జన సమీకరణపై రాష్ట్ర సీనియర్ నాయకులతో ఓ కమిటీని వేయబోతున్నాం. నిరుద్యోగ మార్చ్ ఏ విధంగా సక్సెస్ అయ్యిందో మీరంతా చూశారు... అమిత్ షా బహిరంగ సభను ఇతర జిల్లాల్లో నిర్వహించాలని ఒత్తిడి వస్తున్నప్పటికీ కష్టాల్లో ఉన్న ఖమ్మం ప్రజలకు ఆత్మవిశ్వాసం కలిగించడానికి, బీజేపీ దమ్మేందో చూపడానికే ఇక్కడ సభ నిర్వహించాలని నిర్ణయించాం. కార్యకర్తలు, యువత ప్రతి ఒక్కరూ తరలి రావాలని కోరుతున్నానని పేర్కొన్నారు.

# నిరుపేదల అభ్యున్నతికి...

(మొదటి పేజీ తరువాయి)



విద్యుత్తును అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కుల చేతి వృత్తులపై జీవనం సాగిస్తున్న వారికి ప్రభుత్వం రూ. 1 లక్ష ఆర్థిక సహాయం అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. గొల్ల, కురుమలు ఆర్థిక పరిపుష్టి సాధించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం గొర్రెల యూనిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టిందని రెండవ విడతలో రూ.6,085 కోట్లతో 3.38 లక్షల మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపినీ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ జి.ఓ 58, 59 పథకం క్రింద ఎలాంటి ఆదెరువు లేని నిరుపదలు ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న వారికి ప్రభుత్వ వారి ఇంటిపై వారికి పూర్తి హక్కు కల్పించాలనే సంకల్పంతో ఖమ్మం నగరంలో ఇప్పటి వరకు 2 వేల 500 మంది పేదలకు పైగా పెద్ద ఎత్తున పట్టాలను అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్కుమార్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, పశుసంవర్ధక శాఖ జెడి.వేణుమనోహర్, బి.సి వెల్ఫేర్ అధికారి జ్యోతి, కార్పోరేటర్లు పగడాల నాగరాజు, శ్రీ విద్యా, కర్నాటి కృష్ణ, రాంమోహన్రావు, శ్రీకాంత్, శ్రీదేవి, వెంకటేశ్వర్లు,జ్యోతి రెడ్డి,హుస్సేన్, శ్రీనివాస్, లక్ష్మి, గోవిందమ్మా, ఉమారాణి, కమల,రోజలిన,విజయనిర్మల,సరస్వతి, వైశ్నవి,రోషిని,కరుణ, రమ,లక్ష్మి, అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలో అన్ని వర్గాలకు

(మొదటి పేజీ తరువాయి)




అందిస్తున్నదని అన్నారు దివ్యాంగులకు రూ .3106 వితంతువులకు ఇతర కేటగిరీల వారికి , ఇతర కేటగిరీల వారికి రూ.2016 చొప్పున అందిస్తున్నామన్నారు

**రెండో విడత గొర్రెల పంపిణీ**

పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో రెండో విడత గొర్రెల పంపిణీని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రారంభించారు. అనంతరం కాంతారావు మాట్లాడుతూ యాదవుల సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని , వారికోసం మేకలు గొర్లు సబ్సిడీ పథకాన్ని అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన అందరికీ గొర్రెల పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.



# కాంగ్రెస్‌లోకే పొంగులేటి..

సహా తిరిగిచ్చే సమయం ఆసన్న మైందని పేర్కొన్నారు. తాను ఓ పార్టీలో చేరుతానని ఊహించిన బీఆర్ఎస్ స్థానిక నేతలు మందు పార్టీలు, పండుగ చేసుకున్నారని, మారిన తన వ్యూహంతో వారికి ఇప్పుడు నిద్ర పట్టడం లేదన్నారు. ప్రజలను పట్టించుకోని కేసీఆర్ ప్రభుత్వాన్ని పాతరేస్తామన్నారు. ఈ సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున ప్రధాన అనుచరులు హాజరైయ్యారు . తర్వాత తన నివాసంలో వివిధ నియోజకవర్గాల ముఖ్య నేతలతో సమావేశమయ్యారు.

# పినపాకలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

అయింది. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే వైరా ఏసిపి యం. ఏ అబ్దుల్ రెహమాన్,సిఐ తాటి పాముల. సురేష్, ఎస్ఐ శాఖమూరి వీరప్రసాద్ హుటా కొట్టిన ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్లి ప్రమాదం సంభవించిన వివరాలు సేకరించారు. క్షతగాత్రులను ఖమ్మం తరలించి కేసు నమోదు చేశారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందినవారు మృతి చెందడంతో ఆ గ్రామం శోక సముద్రంలో మునిగిపోయింది.

## కుల, చేతివృత్తిదారులకు ఆర్థిక సాయం

**బూర్గంపాడు, జూన్ 9 (మనం న్యూస్)**: బీసీల్లోని కులవృత్తుల్లో ఉన్న వారికి, చేతివృత్తిదారులకు పనిముట్లు, ముడిసరుకు కొనుగోలుకు బ్యాంకు లింకేజీ లేకుండా రూ.లక్ష ఆర్థిక సాయం అందించాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ మహోన్నత నిర్ణయం మేరకు శుక్రవారం బూర్గంపహాడ్ మండలంలోని 9 మంది లబ్ధిదారులకు ఎంఎల్ఏ, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అందచేశారు. ఒక్కొక్కరికి లక్ష రూపాయల విలువైన చెక్కులను కలెక్టర్‌తో కలిసి రేగా కాంతారావు అందచేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, ఎంపిడిఓ వివేక్ రామ్, పంచాయితీ రాజ్ ఎఈ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజ్ నిర్మాణ పనులను పరిశీలించిన రేగా

**కరకగూడెం జూన్ 9 (మనం న్యూస్)**: కరకగూడెం మండలం బట్టుపల్లి గ్రామపంచాయతీలో సుమారు 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో జరుగుతున్న సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఎంఎల్ఏ రేగా కాంతారావు పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. గతంలో ఎవరూ చేయని విధంగా చాలా అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇప్పటికే మండలంలో బిటి రోడ్లు సిసి రోడ్ల నిర్మాణం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. మిగిలిపోయిన అటువంటి పనులను కూడా పూర్తి చేస్తామన్నారు. మండల వ్యాప్తంగా బ్రిడ్జిల నిర్మాణం పూర్తిచేసుకుని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం వల్ల ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, యూత్ నాయకులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



## రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అవునురి మధు

**ఆళ్లపల్లి, జూన్ 9 (మనం న్యూస్)**: మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ సిపిఐ (ఎంఎల్) పార్టీ ఆఫీసులో అఖిల భారత రైతు కూలి సంఘం మండల కార్యవర్గం సమావేశం శుక్రవారం బత్తిని సత్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవునూరి మధు, గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు బట్ట సురేష్, మండల కార్యదర్శి నరేష్ పాల్గొని వారు మాట్లాడారు. రైతులను ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని, కల్తీ విత్తనాలు ఎరువులు పురుగుల మందులు మార్కెట్లోకి రావడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం 21 మంది సభ్యులతో అఖిలభారతం రైతు కూలీ సంఘం మండల కమిటీని ఏన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతుకూలి సంఘం నాయకులు అరుణోదయ కళాకారులు పాల్గొన్నారు.




## జామాయిల్ మొక్కల పెంపకానికి బీపీఎల్ ప్రోత్సాహకం

**ములకలపల్లి,జూన్ 9(మనం న్యూస్)**: భద్రాచలం పేపర్ బోర్డు రైతులకు జమాయిల్ మొక్కల పెంపకం కోసం ఉచితంగా ఇస్తున్నట్లు ప్లాంటింగ్ ప్రాంతీయ మేనేజర్ జితేందర్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిమ్మంపేట లో జరిగిన జమాయిల్ రైతుల సమావేశంలో ఆయన రైతులకు అవగాహన కల్పించారు. ఇప్పటివరకు రైతులు జామయిల్ మొక్కలు కొనుగోలు చేసి సొంత ఖర్చులతో సాగు చేసేవారని ప్రస్తుతం బీపీఎల్ ఈ ఏడాది నుంచి రైతులకు ఉచితంగా మొక్కలు అందించడమే కాకుండా ప్రోత్సాహకంగా ఒక్కో ఎకరానికి రూ.4500 నేరుగా రైతులకు అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## ఆన్లైన్ క్విజ్ లో పాల్గొనండి..బహుమతులు పొందండి

### టీపిసిసి సభ్యురాలు, జెడ్పీటిసి సున్నం నాగమణి

**ములకలపల్లి, జూన్ 9(మనం న్యూస్)**: హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా నిర్వహిస్తున్న రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటేషన్లో పాల్గొనాలని శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట నియోజకవర్గం ఎల్డిఎం ఇంచార్జ్ ఏనుగుల అర్జునరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏనుగుల అర్జున్ రావు, జడ్పీటీసీ సున్నం నాగమణి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటేషన్లో యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ యూత్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటేషన్ లో రిజిస్ట్రేషన్ కొరకు 7661899899 నెంబర్కు మిసిడ్ కాల్ ఇవ్వడం ద్వారా లింక్ పంపించడం జరుగుతుందని,ఆ లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ చివరి తేదీ: 17 జూన్ 2023,ఆన్లైన్ పరీక్ష: 18 జూన్ 2023 ఉదయం 10.00 గం,, నుండి సాయంత్రం 6.00 గం,, ల వరకు.అర్హత వయస్సు 16 నుండి 35 సం,,.సమయం 60 ప్రశ్నలు 60 నిమిషాలు గా ఉంటుందని తెలిపారు.ఈ క్విజ్ కాంపిటీషన్లో పాల్గొన్న వారికి మొదటి బహుమతి లాప్ టాప్ , రెండో బహుమతి స్మార్ట్ ఫోన్ ,మూడో బహుమతి ట్యాబ్లెట్. అసెంబ్లీ నియోజకవర్గంలోని మహిళా టాపర్లకు ఎలక్ట్రిక్ స్కూటర్ అందించబడును. అసెంబ్లీ నియోజకవర్గానికి 40 ప్రోత్సాహ బహుమతులు కూడా కలవు. 10 స్మార్ట్ వాచీలు, 10 ఇయర్ బడ్స్, 10 హార్డ్ డ్రైవ్లు,10 పవర్ బ్యాంకులు కలవు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాండ్ర. ప్రభాకరరావు, ఓబీసీ సెల్ అధ్యక్షుడు పుష్పాల. హనుమంతు, ఎండి అంజుమ్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు , పామర్తి కృష్ణారావు, పాలకుర్తి భూషణం, కొండ్రు రవి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర ఏర్పాటుకు సార్ధకత

### ప్రజల సమస్యలపై పోరాటాలకు తగ్గేది లేదు : కాంగ్రెస్ నాయకులు రామ్మూర్తి నాయక్

**కారేపల్లి, జూన్ 9 (మనం న్యూస్)** ;ఎందరో పోరాటం, బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నినాదానికి సార్ధకత చేకూరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని వైరా నియోజకవర్గ నాయకులు ధారావత్ రామ్మూర్తి నాయక్ అన్నారు. శుక్రవారం కారేపల్లి లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీకి లేనటువంటి విధంగా క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, ఓటింగ్ ఉన్నదని నాయకత్వం లోపంతో పార్టీకి ఎదురు దెబ్బలు తగిలాయని ఈ విషయాన్ని గుర్తించిన అధిష్టానం క్షేత్ర స్థాయిలో నాయకత్వం కోసం లీడర్షిప్ డెవలప్మెంట్ మిషన్ అనే పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం తోనే కర్ణాటక ఎన్నికలలో అద్భుతమైన విజయాలు సాధించిందని ఇదే పంథాలో తెలంగాణ రాష్ట్రంలో సైతం కొనసాగించి రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులో భాగంగానే వైరా నియోజకవర్గ ఎల్డిఎం కోఆర్డినేటర్ దుంపటి నగేష్ విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించి ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీలను కమిటీలుగా ఏర్పాటు చేసి ప్రజలకు పార్టీకి సంధానకర్తగా ఉండే విధంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. తొమ్మిదేళ్లు గడిచినా అనేక ప్రజా సమస్యలను గాలికి వదిలేసి మాయమాటలు చెప్పి రాష్ట్ర ప్రభుత్వం కాలం గడుపుతుంది అన్నారు. వైరా నియోజకవర్గంలో జూలూరుపాడు, కారేపల్లి , ఏన్కూరులలో పోడు భూముల సమస్య నిత్యం రగులుతూనే ఉంటుందని ఖమ్మం వచ్చినప్పుడు సభలో కుర్చీ వేసుకొని మరీ సమస్య పరిష్కరిస్తానన్న కేసీఆర్ కి ఇంతవరకు కుర్చీ దొరకలేదా అని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల ఎకరాలలో పోడు రైతులు వ్యవసాయం చేస్తున్నారని చెప్పిన కేసీఆర్ ఇటీవల కాలంలో 4 లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలు ఇస్తానని చెబుతున్నారని మరి మిగిలిన ఏడు లక్షల ఎకరాలలో వ్యవసాయం చేసుకుంటున్న పోడు రైతుల పరిస్థితి ఏంటన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల రుణమాఫీ చేయలేని కేసీఆర్ ప్రభుత్వం ఇక్కడి సొమ్మును తీసుకొని వెళ్లి పంజాబ్ రాష్ట్రంలోని రైతులకు పరిహారం కింద ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇటీవల ప్రకటించిన కులవృత్తుల వారికి లక్ష రూపాయల సహాయం అనేది ఎన్నికల ఎత్తుగడలో భాగంగానే ఉందన్న విషయం ప్రజలందరూ గ్రహించాలన్నారు. దళిత బంధు అని అట్టహాసంగా ప్రారంభించిన కేసీఆర్ తూతూ మంత్రంగా అమలు చేసి ఇప్పుడు బీసీలకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అని మరొక కొత్త మోసానికి తెర తీశారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాబోయేది ఎన్నికల కాలమని బంగారు తెలంగాణ కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వమే రావాలని ఆ దిశగా ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు వాంకుడోత్ గోపాల్ నాయక్, నాయకులు సురేందర్ మనియార్, దారావత్ బద్రు నాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, ఓం ప్రకాష్ బూబ్, పోలగాని శ్రీనివాసరావు, ఈసాల ఛాయాదేవి, ఈసాల వెంకటేశ్వర్లు, సంగు నాగయ్య, పురం గోవర్ధన్, నాగేశ్వరరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ గాంధీ క్విజ్ పోటీలలో భారీగా పాల్గొనండి

### టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల

**కారేపల్లి, జూన్9 (మనం న్యూస్)**;తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన నిర్వహించనున్న రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీలలో యువత భారీగా పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల కోరారు. శుక్రవారం కారేపల్లిలో విలేకరులతో మంజుల మాట్లాడుతూ దేశ చరిత్ర స్వాతంత్ర సంగ్రామం, రాష్ట్ర చరిత్రకు సంబంధించిన ప్రశ్నలతో 60 నిమిషాల వ్యవధితో ఈ నెల 17వ తేదీన రాజీవ్ గాంధీ క్విజ్ పోటీలు నిర్వహించనున్నామని, నియోజకవర్గస్థాయిలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పోత్సాహ బహుమతులుఇవ్వ నున్నట్లు పేర్కొన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహిళకు విద్యుత్ ద్విచక్ర వాహనం బహుమతిగా ఇవ్వడం జరుగుతుందన్నారు. 766189899 నెంబర్ కి మిస్ కాల్ ఇస్తే సంబంధిత క్విజ్ పోటీలలో పాల్గొనడానికి పూర్తి సమాచారం అడుగుతుందని ఈ సమాచారం నమోదు చేసేటప్పుడు 2534 కోడును నమోదు చేసి ఈ ప్రక్రియ ద్వారా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసాల ఛాయాదేవి తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలపై కేంద్రంతో చర్చిస్తా

## ఆయిల్ ఫామ్ రైతులకు ఎంపీ నామ భరోసా



**ఖమ్మం, జూన్ 9(మనం న్యూస్):** గిట్టుబాటు ధరకు సంబంధించి తెలంగాణా ఆయిల్ ఫామ్ రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసికెళ్ళి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆయిల్ ఫామ్ రైతు ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. తెలంగాణా ఆయిల్ ఫామ్ ఫార్మర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయిల్ ఫామ్ రైతు ప్రతినిధులు హైదరాబాద్ లో ఎంపీ నామ నాగేశ్వరరావు ను కలసి సమస్యలను వివరించి వినతపత్రం అందచేశారు. ఈ సందర్భంఅ ఎంపీ నామ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఇప్పటికే పలు విడతలుగా కేంద్రం దృష్టికి తీసికెళ్లడం జరిగిందని అన్నారు. మళ్లీ కేంద్రం తో మాట్లాడతానని చెప్పారు. ఉత్పత్తి వ్యయం ఇబ్బడి ముబ్బడిగా పెరిగి, గిట్టుబాటు ధర పడిపోవడంతో ఆయిల్ ఫామ్ రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని రైతు ప్రతినిధులు ఈ సందర్భంగా ఎంపీ నామ దృష్టికి తీసికెళ్లారు. ఆయిల్ పామ్ , ఇతర నూనె గింజల రైతులను ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్న క్రూడ్ పామ్ ఆయిల్ ( సీపీవో ) సుంకం రహిత దిగుమతి గురించి నామ దృష్టికి తీసు కొచ్చారు. ఎఫ్ఎఫ్బి ధర 2022 మే నెలలో టన్నుకు రూ. 23,635/- తగ్గిందన్నారు. సెప్టెంబరు 2022 నాటికి రూ. 13,000/ - కు ధరలు తగ్గిన ఫలితంగా తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. 2019-20లో 49 శాతం ఉన్న దిగుమతి సుంకాలు ఏప్రిల్ 2022 నాటికి జీరో చేయ బడ్డాయని, దీనికి తోడు ఎరువుల ధరలు భారీగా పెరగడంతో పాటు ధరలు భారీగా తగ్గినప్పటికీ దేశీయ రైతులను రక్షించడానికి ఎటువంటి దిగుమతి సుంకాలు విధించబడలేదని రైతు ప్రతినిధులు నామకు తెలిపారు. సీపీవో ధర కోసం దిగుమతి సుంకాన్ని కొనసాగించాలన్నారు.రూ. 1,20,000/- ద్వారా ఆయిల్ పామ్ , ఇతర నూనెగింజల పంటల సాగు ఖర్చు కవర్ చేయబడుతుందని చెప్పారుదిగుమతి సుంకాలను నియంత్రించడానికి, దేశీయ రైతులను అనవసరమైన విదేశీ పోటీ నుండి రక్షించడానికి 'డైనమిక్ ఇంపోర్ట్ డ్యూటీ మెకానిజం'ను రూపొందిం చేలా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని నామను కోరారు. ఆయిల్పామ్ పంటను ప్రవేశపెట్టిన సమయంలో లాభదాయకమైన ధరను అందజేస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చి, తర్వాత విస్మరించిందని అన్నారు. దీని వల్ల ఆయిల్ పామ్ రైతులు చాలా నిరాశ చెందుతున్నారని రైతు ప్రతినిధులు నామతో అన్నారు ఈ 32 సంవత్సరాలలో, ధర పడి పోయిన కారణంగా భారత దేశంలోని రైతులు 1,20,000 ఎకరాలకు పైగా ఆయిల్పామ్ తోటలను తొలగించారన్నారు. భారత దేశంలోని రైతులు ఇండో నేషియా, మలేషి యాలోని అటవీ తోటలతో పోటీ పడే పరిస్థితి లేదన్నారు. 2017 సంవత్స రంలో, ఆయిల్పామ్ రైతులు సీఏసీపీ కి ప్రాతినిధ్యం వహించి ఆయిల్పామ్ సాగు ఖర్చుకు సంబంధించి ఫ్రెష్ ఫ్రూట్ బంచెస్ ( ఎఫ్ఎఫ్ బి ) ప్రతి టన్ను కు 13,000 చెల్లించేలా అంగీకరించిందన్నారు. కానీ ఇప్పుడు ఎరువులు, ఇతర ఇన్పుట్ ఖర్చులు 100 శాతం పైగా పెరిగాయని, ఎఫ్ఎఫ్ బి యొక్క ప్రతి టన్నుకు ఉత్పత్తి వ్యయం రూ. 19,000 లు దాకా పెరిగిందని చెప్పారు.అయితే కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఆచరణీయ ధర సూత్రంలో గింజల విలువను కలిగి ఉండదని, రైతుల వాటాల విషయంలో కూడా ఇబ్బందికర పరిస్థితులు గురించి, నామ దృష్టికి తీసుకొచ్చారు.ఇందుకు సంబంధించి కేంద్రం తీసు కొచ్చిన జీవో వల్ల తెలంగాణ రైతులకు తీవ్ర నష్ట దాయ కమని చెప్పి, తాము కేంద్రం ఇచ్చిన జీవోను వ్యతి రేకించినట్లు చెప్పారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్-ఆయిల్ పామ్ ( ఎన్ ఎంఇఓ - ఓపి) కింద 2021-22 మధ్య కాలంలో ఆమోదించ బడిన ప్రకారం, భారత ప్రభుత్వం ఇప్పుడు ఎఫ్ఎఫ్బి ధరను టన్ను రూ. 13,346 లుగా చేసిందని తెలిపారు. ఈ ధర 01.11. 2022 నుండి 31.10.2023 వరకు అమలులో ఉంటుందన్నారు.అయితే కేంద్ర ప్రభు త్వంతో ఎంవోయూపై సంతకం చేసిన రాష్ట్రాలకు మాత్రమే ఈ వయ బిలిటీ ధర చెల్లింపు వర్తిస్తుంద వివరించారు.మన రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతులకు నష్టం వాటిల్లుతుండడంతో తెలంగాణా ప్రభుత్వం కేంద్రం తీసుకొచ్చిన ఈ ఫార్ములాను వ్యతిరేకించి, ఎంవోయూ కు అంగీకరించలేదని రైతు ప్రతినిధులు నామకు వివరించారు. ఎంపీ నామను కలసిన వారిలో రైతు నాయకులు బండి భాస్కర్ తదిత రులు ఉన్నారు.

# లక్ష జన నినాదమే ప్రజాగర్జన

## సబ్బండ వర్గాల సమీకరణే లక్ష్యం - సచ్చీలతతో కూడిన సిపిఐ ప్రజాపోరాటం

## జోరుగా ప్రైవేటీకరణ కాంట్రాక్టీకరణ : మీడియా సమావేశంలో కూనంనేని

**ఖమ్మం, జూన్ 9(మనం బ్యూరో) :** లక్ష మంది జన నినాదమే ఈ నెల 11న కొత్తగూడెంలో జరగనున్న ప్రజాగర్జన బహిరంగ సభ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ బహిరంగ సభకు సబ్బండ వర్గాల సమీకరణే లక్ష్యంగా నెల రోజులుగా సిపిఐ శ్రేణులు పని చేస్తున్నాయని ఆయన తెలిపారు. శుక్రవారం ఖమ్మం సిపిఐ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి తీసుకు రావడంతో సిపిఐ భవిష్యత్ కార్యాచరణకు సంబంధించి బహిరంగ సభలో దిశా నిర్దేశం చేయనున్నామని ఆయన తెలిపారు. ప్రజాపోరాటాలు, పార్టీ విస్తృతితో పాటు ఎన్నికలు కూడా పార్టీ కార్యక్రమంలో ఒక భాగమని ఆయన స్పష్టం చేశారు. తొమ్మిదేళ్ల బిజెపి పాలనపై నెల రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా మూడు వేల గ్రామాల్లో ప్రచారం చేయడంతో పాటు లక్ష మంది కార్యకర్తలను ఈ కార్యక్రమంలో పాలు పంచుకునేలా చేశామని, ప్రత్యక్షంగా, పరోక్షంగా కోటి మందికి సందేశాన్ని అందించామన్నారు. దేశికో బచావో - బిజెపికో హఠావో నినాదంతో పార్టీ విస్తృత కార్యక్రమం తీసుకోవడం ద్వారా ఆర్ఎస్ఎస్, బిజెపి మత భావజాలాన్ని నిలువరించగలిగామన్నారు. దేశ వ్యాప్తంగా బిజెపికి గడ్డుకాలం ప్రారంభమైందని రామాలయం ఉన్న అయోధ్య మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ ఆరు స్థానాల్లో విజయం సాధించిందని రామాలయం ఉన్న ప్రాంతంలో కూడా సిపిఐ అభ్యర్థి కౌన్సిలర్గా గెలుపొందారని సాంబశివరావు తెలిపారు. బిజెపి తొమ్మిదిన్నర ఏళ్లలో జాతీయ సంస్థలను విక్రయించడం, మత ప్రచారాన్ని చేయడం. ప్రైవేటీకరణను వేగవంతం చేయడం తప్ప సాధించింది ఏమి లేదన్నారు. బ్యాంకులు, రైల్వేలు, ఎల్బీసి సహా ప్రధాన సంస్థలన్నింటిని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కూడా ప్రభుత్వ ఆధీనత స్థానే కాంట్రాక్టీకరణ పెరిగి పోయిందని బిజెపి ప్రైవేటీకరణ వైపు పరుగులు పెడుతుంటే రాష్ట్రంలో కాంట్రాక్టీకరణ జరుగుతుందన్నారు. ప్రజల పక్షాన సిపిఐ సచ్చీలతతో కూడిన ప్రజాపోరాటాలను నిర్వహిస్తుందని పార్టీ విస్తృతి కోసం విశేష కృషి జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడుతూ తమ కర్తవ్యాన్ని నెరవేరుస్తామన్నారు. డబ్బు రాజకీయాలకు కాలం చెల్లేరోజు రాక తప్పదని అన్ని రంగాలు అవినీతిమయమై దిగజారుడు తనం పెరుగుతుందని దీనిని నిలువరించక తప్పదన్నారు. దామాషా ప్రతిపాదికన ఎన్నికలు నిర్వహించాలని కూనంనేని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నాలుగు లక్షల ఎకరాలకు పోడు పట్టాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని కానీ



అర్హులైన రైతుల స్వాధీనంలో ఉన్న భూమి ప్రకారం 11 లక్షల ఎకరాలకు పట్టాలు ఇవ్వాలని కూనంనేని డిమాండ్ చేశారు. పింఛన్లు, డబుల్ బెడ్రూం ఇండ్లతో పాటు కాంట్రాక్ట్ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న శ్రమ దోపిడీని నిలువరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సొంత స్థలంలో ఇండ్లు నిర్మించుకునే వారికి రూ. 10 లక్షలు ఇవ్వాలని, సొంత స్థలాలు లేని వారికి నివాస స్థలాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉండటానికి ఇల్లు, చదువు, వైద్యం, పింఛన్ సౌకర్యం లక్ష్యాలుగా సిపిఐ పని చేస్తుందని కూనంనేని స్పష్టం చేశారు. కౌలు రైతులకు న్యాయం చేయాలని, భద్రత 1/3కల్పించాలని ఆయన కోరారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా ఆది నుంచి పార్టీకి దన్నుగా నిలిచిందని అందుకే కొత్తగూడెంలో ప్రజాగర్జన సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవినీతిమయమైన పాలక పార్టీల వల్ల ప్రజలు విసిగిపోయారని కమ్యూనిస్టుల వైపు చూడక తప్పని రోజులు వస్తున్నాయని ఆయన తెలిపారు. గత ఎన్నికల్లో 10 స్థానాల్లో ఎనిమిది స్థానాల్లో గెలుపుకు సిపిఐ కారణమని కమ్యూనిస్టులను తక్కువగా చూపాలనుకునే వారు కు విమర్శలు చేస్తున్నారని ఆయన తెలిపారు, సిపిఐ ప్రజాపోరాటానికి సంపూర్ణ మద్దతు నివ్వాలని సాంబశివరావు కోరారు. సింగరేణి, రైతులు, ఉద్యోగ, కార్మిక వర్గాలు, దళితులు, గిరిజనుల సమీకరణ లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఈ బహిరంగ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా, జాతీయ నాయకులు నారాయణ, అజీజ్ పాషా, చాడ వెంకట రెడ్డి, పువ్వాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొంటారని కూనంనేని తెలిపారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా, సిద్ధినేని కర్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జనావాసాల పైనుంచి వెళ్లిన 33 కెవి లైన్ ను మార్చాలి:సిపిఎం

**భద్రాచలం ,జూన్ 9( మనం న్యూస్ ) :** పట్టణంలోని అశోక్ నగర్ కొత్త కాలనీలో జనావాసాల పై నుండి వెళ్లినటువంటి 33 కెవి విద్యుత్తు లైను వెంటనే మార్చాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 14వ వార్డు పరిధిలో జనరల్ బాడీ సమావేశం ఆకుల సుశీల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త కాలనీలో జనావాసాల పై నుండి వెళ్ళినటువంటి 33 కెవి లైను కారణంగా అనేక ప్రమాదాలు చోటు చూసుకుంటున్నాయని ,అనేక మార్లు విద్యుత్ అధికారులు దృష్టికి తీసుకువెళ్లినా, లైన్ మార్పుకు చొరవ చూపడం లేదని విమర్శించారు. రానున్నది వర్షాకాలం కావడంతో కరెంటు లైన్ కింద ఉన్న గృహాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని, తక్షణమే లైన్ మార్పుకు విద్యుత్ అధికారులు చొరవ చూపాలని కోరారు. కాలనీలోని స్థానికంగా ఉన్న సమస్యలపై పార్టీ కార్యకర్తలు ప్రజలను కదిలించి కార్యక్రమాలురూపొందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జోన్ కమిటీని 22 మందితో ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా జోన్ పరిధిలోని రెండు బూత్ లకు కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, సొసైటీ డైరెక్టర్ చాట్ల శ్రీనివాస్,యర్రంశెట్టి వెంకట రామారావు, ఫ్రూట్స్ రాము, పిట్టల రాజబాబు, బుయ్యని హైమావతి, వాగ్దాన లక్ష్మి, ఆదిలక్ష్మి, సరోజినీ, లీల, పద్మ, యర్రంశెట్టి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణాలో ఉసిరికాయలపల్లి యువకులు అరెస్ట్



**కారేపల్లి రూరల్, జూన్9 (మనం న్యూస్) :** మత్తు పదార్థాలైన గంజాయి అక్రమ రవాణాలో సింగరేణి మండలంకు చెందిన ఇరువురు వ్యక్తులు అరెస్టు అయ్యారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన ఎల్లబోయిన సురేష్, మారుతి వెంకటేష్ లు భద్రాచలంలో అనుమానాస్పదంగా కనిపించడంతో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీ చేయగా ఏడు కిలోల ఎండు గంజాయి కలిగి ఉండడంతో వెంటనే అదుపులోకి తీసుకొని స్థానిక భద్రాచలం పోలీస్ స్టేషన్లో అప్పగించారు. వీరి నుండి 7.80 కిలోల ఎండు గంజాయి, రవాణాకు ఉపయోగించిన కెటిఎమ్ స్పోరట్స్ బైక్ను స్వాధీనం చేసుకున్నారు.

# తండ్రి స్ఫూర్తితో తనయుడు ఆదర్శం

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించిన సర్పంచ్ కొండబాల



**తిరుమలాయపాలెం, జూన్ 9 (మనం న్యూస్):** తిరుమలాయపాలెం గ్రామంలో 1981, 82 సంవత్సరంలో అప్పటి, సర్పంచ్ స్వర్గీయ కొండబాల రామనాథం ప్రత్యేక కృషితో ప్రజా సమస్యలు తెలుసుకొని, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం , ఇప్పిచ్చి, అప్పటి ప్రభుత్వ సమక్షంలో, ఇల్లు కట్టించినాడు. అప్పటినుండి ఇప్పటివరకు, ఇంటి స్థలం లేక ఇల్లు లేక, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తండ్రిస్ఫూర్తితో వారి కుమారుడైన ఇప్పటి సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ, ప్రత్యేక కృషితో , ఇంటి స్థలం లేని కుటుంబాలకు, సీఎం కేసీఆర్ ఆశీస్సులతో, మన ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డితో మాట్లాడి మారెమ్మ తల్లి గుడి దగ్గర, సీఎంఆర్ ఫంక్షన్ హాల్లో మన ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఎమ్మెల్సీ తాత మధుగారు సమక్షంలో, ఇల్లు లేని పేద కుటుంబాలకు, ఇల్లు కట్టుకొనుటకు, ఇంటి స్థలం పట్టాలు ఇచ్చినారు. అందుకుగాను ,సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లుకి, ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డికి ,ఎమ్మెల్సీ తాత మధుసూదన్ కి, తిరుమలయపాలెం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# డిగ్రీ కళాశాలకు వాటర్ కూలర్ బహుకరణ



**భద్రాచలం, జూన్ 9( మనం న్యూస్ ) :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలంలో శుక్రవారం నాడు సాయంత్రం ప్రేరణ స్వచ్ఛంద సంస్థ (భద్రాచలం వైద్యుల కుటుంబ సభ్యులు) తరపున 200 లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ కూలర్ ను విద్యార్థుల సౌకర్యార్థం బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు డి భద్రయ్య, వైద్యులు డాక్టర్ జయ భారతి ,కమల రాజశేఖర్,ప్రేరణ స్వచ్ఛంద సంస్థ సభ్యులు, ఎస్టీవో సుభద్ర ,వికాస తరంగిణి సభ్యులు వెంకటాచారి ,కళాశాల అధ్యాపకులు వీరన్న ,కామేశ్వర రావు ,సమీరా ఇతర అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది, పాల్గొన్నారు.

# పెరిక సంఘం ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



**కరకగూడెం జూన్ 9 (మనం న్యూస్):** పాల్వంచ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద భవానీ ఫంక్షన్ హాల్ జరగనున్న జిల్లా పురగిరి క్షత్రియ పెరిక సంఘం జిల్లా ఆత్మీయ సమ్మేళనం, జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు బరపటి ప్రసాద్, జిల్లా కార్యదర్శి పూజారి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని అనంతారం, భట్టుపల్లి, కరకగూడెం, పినపాక, మణుగూరు మండలాల్లో పర్యటించి కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల అధ్యక్షులు చిట్టి వెంకటేశ్వర్లు, అత్తె నాగేశ్వరరావు, తిప్పని శ్రీనివాసరావు, కొమ్మ ప్రసాద్, అత్తె సత్యం, వైద భిక్షపతి, మణుగూరు మండల అధ్యక్షులు చిట్టి మల్లేష్, బైరిశెట్టి సూర్యం, పూజారి వెంకన్న, చిట్టి శ్రీను, ముద్దం సతీష్, బిల్ల సత్యం, చిట్టి నర్సయ్య, అత్తె సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ ఫలాలు అందని ఇల్లు లేదు

## లబ్ధిదారులతో కలసి సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి టౌన్, జూన్ 9 ( మనం న్యూస్ ):**తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందని ఇల్లే లేదని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య స్పష్టం చేశారు. మంచి పనులు చేయడంలో దేశానికి తెలంగాణ ఉదాహరణగా నిలిచిందని తెలిపారు.తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పెనుబల్లిలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో సంక్షేమ ఫలాల లబ్ధిదారులతో సంక్షేమ దినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో ఘనంగ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించేందుకు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రవేశపెట్టిన రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీసీ కుల వృత్తుల సామాజిక ఆర్థిక అభివృద్ధి సాధించడం కొరకు ప్రవేశపెట్టిన బీసీలకు రూ. లక్ష ఆర్థిక సహాయం పథకంలో భాగంగా లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అందజేశారు. పేదింటి ఆడబిడ్డల పెళ్ళి కానుకగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను, చెక్కులతో పాటు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పెళ్లికూతురులకు సొంత ఖర్చులతో చీరను బహుకరించారు. ప్రభుత్వ స్థలాల్లో కొన్నాళ్ల క్రితం ఇండ్లను నిర్మించుకున్న నిరుపేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం సంక్షేమ ఫలాల లబ్ధిదారులతో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహపంక్తి భోజనం చేశారు.

# దశాబ్ది ఉత్సవాల్లో కులవృత్తిదారులకు చెక్కులు పంపిణీ



**భద్రాచలం, జూన్ 9 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శుక్రవారం నాడు మార్కెట్ యార్డ్ వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ద్వారా అధికారులు నూతనంగా ప్రవేశ పెట్టిన కులవృత్తుల వారికి చేయూత కు లక్ష రూపాయల సహాయం పథకం ద్వారా భద్రాచలం నియోజకవర్గంలో ముందుగా 10 మంది లబ్ధిదారులు చెక్కుల పంపిణీ చేశారు. తరువాత కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేయటం జరిగింది.. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ఆసరా పెన్షన్ ,దళిత బంధు ,కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కులాంతర వివాహాల ప్రోత్సాహం, బీసీ వెల్ఫేర్ ,ఎస్సీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్ యొక్క శాఖ ల ద్వారా ప్రభుత్వం ప్రజలకు చేస్తున్నటువంటి సంక్షేమం గురించి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నాగలక్ష్మి మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, వచ్చిన వారికి భోజనలు ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కె ఇందిరా, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి నాగలక్ష్మి ,ప్రత్యేక అధికారి రామకృష్ణ, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి , బీసీ వెల్ఫేర్ శాఖ సిబ్బంది, ఎస్సీ వెల్ఫేర్ శాఖ సిబ్బంది, ఐకెపి ఎపిఎం, సిబ్బంది, ,కులవృత్తుల అధ్యక్షులు, ఆసరా పెన్షన్ లబ్ధిదారులు ,దళిత బంధు లబ్ధిదారులు ,ప్రజలు వివిధ శాఖా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఆర్టిసి చేరువయ్యేలా కృషి చేయాలి : ఏసిపి



**సత్తుపల్లి టౌన్, జూన్ 9 ( మనం న్యూస్ ):** ఆర్టీసీని గ్రామాలలోని ప్రజలకు చేరువచేసేలా విలేజ్ బస్సు ఆఫీసర్లు కృషి చేయాలని కల్లూరు ఏసిపి బి.రామానుజమ్ కోరారు. శుక్రవారం సత్తుపల్లి డిపో లో డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన విలేజ్ బస్ ఆఫీసర్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆర్టీసీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశానుసారం రాష్ట్రంలోని అన్ని డిపోలలో విలేజ్ బస్ ఆఫీసర్ల వ్యవస్థ శుక్రవారం నుండి అమలు కావడం హర్షించదగిన విషయమని అన్నారు. ఆర్టీసీ అందించే రాయితీలను గ్రామాలలోని ప్రజలకు వివరించడమే కాకుండా సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీను ఆదరించాలని వీరు ప్రజలను కోరమన్నారు. ఆర్టీసీని ప్రజలకు చేరువ చేయడానికి విలేజ్ బస్ ఆఫీసర్లు వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. అనంతరం డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఆర్టీసీ ప్రవేశపెట్టే పథకాలను ప్రజలకు వివరించడమే కాకుండా ప్రజల నుండి అందే వినతులు సైతం అధికారులకు వివరిస్తూ ప్రజలకు సంస్థకు వారధిగా విలేజ్ బస్ ఆఫీసర్లు ఉంటారని ఆమె అన్నారు. ముందుగా ముఖ్యఅతిథిగా హాజరైన ఏసీపి రామానుజమ్, డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి డిపో గ్యారేజీలో మొక్కలను నాటారు. అనంతరం విలేజ్ బస్ ఆఫీసర్లుగా ఎన్నికైన సిబ్బందికి అవసరమైన కిట్టులను అందించారు. సంస్థ అభివృద్ధికి నిరంతరం విలేజ్ బస్ ఆఫీసర్లు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి తో పాటు అసిస్టెంట్ మేనేజర్ పి.విజయ శ్రీ , ఏఎంఎఫ్ వెంకటనారాయణ , స్టేషన్ మేనేజర్ గడ్డం శ్రీనివాస్ , వెల్ఫేర్ కమిటీ సభ్యులు కిరణ్ బాబు, పలువురు ఏడీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# నల్లచెర్వు వద్ద చెరువు పండగ



**సత్తుపల్లి టౌన్, జూన్ 9 (మనం న్యూస్):** సదాశివునిపాలెం గ్రామములో సర్పంచ్ సరస్వతి దామోదరరెడ్డి ఆధ్వర్యంలో నల్లచెర్వు వద్ద స్నేహపూర్వక సబ్బంద వర్గాల భోజనాలు చేసి ఆట పాటలతో కోలాట నృత్య ప్రదర్శనలు చేసుకోవటం జరిగినది. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ కుసంపూడి రామారావు , ఉప సర్పంచ్ కాల్నేని వెంకటేశ్వర్రావు, వినుకొండ వెంకట రమయ్య, సెక్రటరీ ఉపేందర్, సూర ప్రకాశరెడ్డి , పర్స కృష్ణ, ముసిపట్ల సాంబశివరావు, తుంబూరు ప్రతాప రెడ్డి, ఆళ్ళ రమేష్, గద్దల వెంకటేష్, జక్కంపూడి సాంబశివరావు, మత్య శాఖ సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఎల్ఓఎస్ దళ కమాండర్ గొట్టా బుజ్జి అరెస్ట్

## – జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి

## – మావోయిస్టులకు తెలంగాణ పోలీసులు ధీటుగానే సమాధానం



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 9 (మనంప్రతినిధి):** ఎల్ఓఎస్ దళ కమాండర్ గొట్టా బుజ్జిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి తెలిపారు. శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. శుక్రవారం ఉదయం 7:30 గంటల సమయంలో చర్ల పరిధిలోని తాలిపేరు డ్యాం వద్ద చర్ల పోలీసులు మరియు 141 సిఆర్పిఎఫ్ బెటాలియన్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీలలో పామేడు ఎల్ఓఎస్ దళ కమాండర్ గొట్టా బుజ్జి అలియాస్ కమల అలియాస్ లక్ష్మిని పట్టుకున్నామని తెలిపారు. పట్టుబడిన మావోయిస్టు దళ కమాండర్ గొట్టా బుజ్జి(29) అలియాస్ కమల అలియాస్ లక్ష్మి చత్తీస్గడ్ రాష్ట్రం , బీజాపూర్ జిల్లా , భూపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని చర్చల్లి గ్రామానికి చెందినదని, ఈమెకు 15 సంవత్సరాల వయసు ఉన్నప్పుడు 2008 వ సంవత్సరంలో దండకారణ్యంలోని మావోయిస్టు పార్టీ పశ్చిమ బస్తర్ డివిజన్ నేషనల్ పార్క్ ఏరియా కమిటీ సెక్రటరీ అయిన మాధవి అనే మావోయిస్టు తన గార్డుగా ఈమెను రిక్రూట్ చేసుకోవడం జరిగిందని, 2008 నుండి 2014 వరకు నేషనల్ పార్క్ ఏరియా కమిటీలో సభ్యురాలుగా పనిచేస్తూ, డబల్ బ్యారెల్ తుపాకిని కలిగి ఉండేదని, అనంతరం 2014 వ సంవత్సరంలో మావోయిస్టు పార్టీ అగ్ర నాయకత్వం ఈమెను పశ్చిమ బస్తర్ నుండి సౌత్ బస్తర్ డివిజన్ కు బదిలీ చేస్తూ, పామేడ్ ఏరియా కమిటీకి అటాచ్మెంట్ చేశారని, అనంతరం ఒక సంవత్సరం తర్వాత అనగా 2015 వ సంవత్సరంలో మావోయిస్టు పార్టీ అగ్రనాయకత్వం ఈమెని పామేడ్ ఎల్ఓఎస్ కమాండర్ గా నియమించిందని, 2015 నుండి ఇప్పటి వరకు ఈమె ఛత్తీస్గడ్ లోని పామేడ్ ఏరియా ఎల్ఓఎస్ కమాండర్ గా పనిచేస్తూ ఇన్సాస్ తుపాకిని కలిగి ఉందని ఎస్పీ తెలిపారు. పోలీసులను హతమార్చాలనే ఉద్దేశ్యంతో ఇతర మావోయిస్ట్ దళ సభ్యులు మరియు మిలిషియా సభ్యులతో కలిసి తాలిపేరు డ్యాం వద్దకు వస్తుండగా ఈమెను పట్టుకోవడం జరిగిందని, పోలీసులను చూసి మిగతా వారు పారిపోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు. పోలీసులకు పట్టుబడ్డ ఈమెనుండి 3 కేజీల సామర్థ్యం గల స్టీల్ క్యాన్, 5 జిలెటిన్ స్టిక్స్ 1 ఎలక్ట్రిక్ డిటోనేటర్, 2 సిరంజీలు, 4 బ్యాటరీలు కార్డేక్స్ వైర్ సుమారుగా 50 మీటర్లు పొడవు కలిగి ఉన్న 3 బండిల్స్, 30 మీటర్లు పొడవు కలిగి ఉన్న ఎలక్ట్రిక్ వైరు బండిల్ ను స్వాధీన పరుచుకున్నట్లు ఎస్పి తెలిపారు. పామేడ్ ఏరియా ఎల్ఓఎస్ కమాండర్ అయిన ఈమె తెలంగాణ చత్తీస్ ఘడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో చత్తీస్ ఘడ్ కి చెందిన పామేడ్ , కిస్టారం , ఉసూర్ , బాసగూడ , తర్రెం పోలీస్ స్టేషన్ల పరిధిలో మరియు తెలంగాణలో చర్ల , దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు విధ్వంసకర ఘటనలలో పాల్గొన్నదని, కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసులపై దాడులు , సిఆర్పిఎఫ్ క్యాంపులపై తుపాకులతో దాడులు చేసిన ఘటనలతో పాటు , ఆదివాసీలను ఇంఫార్మెర్ల నెపంతో హతమార్చిన పలు ఘటనలలో ఈమె కీలకంగా వ్యవహరించిందని ఎస్పీ తెలిపారు.ఈమెపై తెలంగాణ రాష్ట్రంలోని చర్ల పోలీస్ స్టేషన్లో 10 కేసులు , దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో 01 , చత్తీస్ ఘడ్ రాష్ట్రం పామేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 06 , కిస్టారం పోలీస్ స్టేషన్ పరిధిలో 09 , ఉసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 02 , తర్రెం , చింతగుప్ప పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒక్కో కేసు మొత్తం ఈమెపై 30 కేసులు నమోదు అయినట్లు ఎస్పీ తెలిపారు. చత్తీస్గడ్ రాష్ట్రంలో పని చేస్తూ నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన నాయకులు గానీ , క్యాడర్ గానీ ఎవరైనా తెలంగాణలో నేరాలకు పాల్పడాలని చూస్తే తెలంగాణ పోలీసులు ధీటుగానే సమాధానం చెప్తారని, ఈ విధంగా అరెస్టు కాబడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిని సహించేది లేదని, ఇప్పటి వరకు చాలామందిని జిల్లా పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని, పట్టుబడిన వారి వద్ద నుండి ఇప్పటివరకు చాలా వస్తువులను , ప్రేలుడు సామాగ్రిని కూడా రికవరీ చేయడం జరిగిందని, సంఘవిద్రోహక శక్తులైన నిషేధిత మావోయిస్టు పార్టీకి ఎవరైనా సహకరిస్తే అలాంటి వారిని గుర్తించి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.తెలంగాణ చత్తీస్ ఘడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో పలు విధ్వంసకర ఘటనలకు ప్రయత్నిస్తూ, తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తూ అమాయక ఆధివాసిలను ఇబ్బందులకు గురిచేయడమే కాక , ఆధివాసి ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, ఇటువంటి నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ సభ్యులపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని, లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే దళ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గాని , స్వయంగా గాని తమ దగ్గరలో గల పోలీసు స్టేషన్లో లేదా జిల్లా ఉన్నతాధికారుల వద్ద గాని సంప్రదించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేసారు. లొంగిపోయే దళ సభ్యులకు జీవనోపాధి , పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరుపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని ఎస్పీ హామీనిచ్చారు.

# ప్రజల వద్దకు చేరువయ్యేందుకు ఆర్టీసీలో విలేజ్ బస్ ఆఫీసర్లు




**మధిర, జూన్ 9(మనం న్యూస్) :** తెలంగాణ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఎండి విసి సజ్జనార్ ఆదేశానుసారం ఆర్టీసీలో వినూత్న కార్యక్రమం విలేజ్ బస్ ఆఫీసర్ వ్యవస్థను మధిర డిపోలో ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో భాగంగా గ్రామాలలో ఉన్న విద్యార్థులకు, ఉద్యోగస్తులకు, దివ్యాంగులకు మరియు సామాన్య ప్రజలకు విలేజ్ బస్ ఆఫీసర్ వ్యవస్థ గ్రామ ప్రజలకు–ఆర్టీసీకి మధ్య ఒక వారధిగా ఉండే విధంగా ఏర్పాటు చేయడమైనది. మధిర డిపో పరిధిలో ఉన్న ప్రతి ఒక్క గ్రామానికి ఒక విలేజ్ బస్ ఆఫీసర్ నియమించడం జరిగింది. డిపో మేనేజర్ ఎస్ దేవదానం అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ చైర్మన్ మొండితోక లత, మున్సిపల్ కమిషనర్ రమాదేవి ముఖ్యఅతితులుగా హాజరై విలేజ్ బస్సు ఆఫీసర్లకు కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జ్ బి వెంకటేశ్వర్లు, ఏంఎఫ్ శ్రీనివాసరావు, ఆఫీస్ స్టాఫ్, సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్ కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న మహిళకు రక్తదానం



**భద్రాచలం ,జూన్ 9( మనం న్యూస్) :** మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళకు భద్రాచలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఏ పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ములుగు జిల్లా, వాజేడు మండలం, మోరుమురు గ్రామానికి చెందిన కృష్ణకుమారి అనే గర్భిణీ మహిళ ప్రసవం కోసం చికిత్స పొందుతుంది.ప్రసవానికి సరిపడినంత రక్తం లేకపోవడంతో రక్తం కోసం ఆశ్రయించగా ట్రస్ట్ ఆధ్వర్యంలోభద్రాచలం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జక్కిరెడ్డి .శ్రీనివాస్ రెడ్డి ద్వారా ఏ పాజిటివ్ బ్లడ్ ను రక్తదానం చేయించి గర్భిణీ మహిళను ఆదుకున్నారు .ఈ సందర్భంగా రక్తదాతకు ట్రస్టు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మా భూమి మాకు ఇప్పించండి మహాప్రభో

## గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా





**చర్ల, జూన్ 9 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో భక్తాంజనేయ స్వామి ఆలయం పక్కనున్న నాలుగు సెంట్ల భూమిని కొంతమంది కబ్జా చేస్తున్నారని ఆలం నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు గ్రామపంచాయతీ కార్యాలయంలో ధర్నాకు దిగారు. పాత చర్లలో ఆలం నాగేశ్వరరావు పూర్వీకులు పర్తగిరి లక్ష్మీనర్సు ఇంటి స్థలము ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన సుమారు 4,సెంట్ల భూమి ఉన్నది. ఇది గత 30, సంవత్సరాలుగా ఖాళీగానే ఉంటున్నదని అ భూమిలో కొంతమంది ఇంటి నిర్మాణం పనులు చేపడుతున్నారని.అ విషయం గురించి స్థానిక ప్రభుత్వ అధికారులు అయిన పంచాయతీ మరియు రెవెన్యూ శాఖ అధికారులను కలిసి వినతి పత్రం ఇచ్చామని బాధితులు తెలిపారు. ఏజెన్సీలో 1/70 చట్టం ఉన్నపటికీ అదివాసి భూములకు రక్షణ లేకుండా పోతుందని అధికారులు స్పందించి సంబంధిత పత్రాలు పరిశీలించి తమకు న్యాయం చేయాలని ఆలం నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు అధికారులను కోరారు.

# కొత్తగూడెం పంచాయతీలో వైద్య శిబిరం



**కరకగూడెం జూన్ 8 (మనం న్యూస్):** కరకగూడెం మండల వ్యాప్తంగా వైద్యాధికారి బైరిశెట్టి దుర్గా నరేష్ ఆధ్వర్యంలో కొత్తగూడెం గ్రామపంచాయతీ మెడికల్ క్యాంపులు నిర్వహించారు. గ్రామాలలో ఇంటింటి సర్వే వైరల్ ఫీవర్ల మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామాలలో వైరల్ ఫీవర్లతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైద్య సిబ్బంది తక్కువగా ఉండడంతో జిల్లా వైద్యాధికారులు రెండు టీములు మండలానికి పంపించి గ్రామాలలో జ్వర పీడిత గ్రామాలను సర్వే నిర్వహించి జిల్లా టీమ్ కు అందజేస్తామని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యం ప్రజలకు అందుబాటులో ఉందని 52 రకాల రక్త పరీక్షలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు వైద్య శిబిరాలను చేసుకోవాలని ఆయన కోరారు. వైరల్ అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత చుట్టు ఎక్కల ప్రాంత పరిస్థితిలను పరి శుభ్రంగా ఉంచు కోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కృష్ణ, నరసింహారావు , రమా దేవి, భద్రమ్మ, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు , పాల్గొన్నారు.

# ఆన్లైన్ మోసంతో ఖాతా ఖాళీ : – రూ.50 వేలు మాయం

**ములకలపల్లి,జూన్ 9(మనం న్యూస్):** నిత్యం ఆన్లైన్ మోసాలపై సోషల్ మీడియా వేదిక గా ఎంత అవగాహన కల్పిస్తున్నా, అమాయకుల ను టార్గెట్ చేసిన మోసగాళ్ళు రకరకాల పేరుతో మోసాలకు తెగబడుతూనే ఉన్నారు. శుక్రవారం ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మోసపోయారు. లింగంపల్లి మధు, చామంతుల లక్ష్మి ఇద్దరు బందువులు. ముందు లక్ష్మి ఫోన్ కు ఒక అపరిచిత వ్యక్తి ఫోన్ చేసి మీ కుటుంబ నియంత్రణ కోసం ప్రభుత్వం డబ్బులు కేటాయించింది. మీ ఎకౌంట్ కు ట్రాన్ఫర్ చేస్తాం అని చెప్పాడు. అకౌంట్ నంబర్ కానీ, ఫోన్ పే కానీ చెప్పమని అడిగాడు. ఈ క్రమంలో లక్ష్మి తన నంబర్ కీ ఫోన్ పే ఉందని చెప్పింది. వెంటనే ఫోన్ కీ మెసేజ్ లింక్ వచ్చింది. అది ఓపెన్ చేస్తే డబ్బులు జమ అవుతాయని చెప్పాడు. లక్ష్మి రెండు సార్లు ఓపెన్ చేసింది. డబ్బులు జమ కాలేదని చెప్పింది. ఇంకా వేరే ఎవరిదైనా నంబర్ ఇవ్వమని అడిగారు. వెంటనే లక్ష్మి తన మేన మామ మధుకీ కాల్ కలిపి వారిని మాట్లాడమని చెప్పింది. ఈ క్రమంలో మోసగాడు లక్ష్మి ఫోన్ హోల్ లో ఉంచి మీ కోడలికి హెల్త్ ఇన్సూరెన్స్ పెండిగ్ లో ఉంది. అని చెప్పి లింక్ పంపిస్తాము ఓపెన్ చేస్తే పని అవుతుందని చెప్పారు. వెంటనే మధు ఆ లింక్ ఓపెన్ చేశాడు. క్షణాల్లో మధు అకౌంట్ లో ఉన్న రూ. 30 వేలు, లక్ష్మి అకౌంట్ లో ఉన్న రూ.20 వేలు మాయం అయ్యాయి. మోసపోయాం అని గ్రహించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## నేడే జాతీయ లోక్ అదాలత్

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి భానుమతి



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 9 (మనంప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఛైర్మన్ ఆదేశాల మేరకు జూన్ 10 వ తారీఖున జిల్లా కోర్టులో జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీపడదగిన సివిల్, క్రిమినల్, మనోవర్తి, మోటరు వాహన ప్రమాద కేసులు, బ్యాంకు ప్రిలిటిగేషన్ కేసులను రాజీమార్గం ద్వారా సామరస్యంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ చక్కని అవకాశం అని తెలిపారు. కోర్టులో పరిష్కారం కానీ పెండింగ్ కేసులను ఇరుపాక్షాలు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు,సమయం మరియు ఇరువురు మనసులను గెలుచుకోవచ్చని న్యాయమూర్తి అన్నారు.

## ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**కరకగూడెం, జూన్ 9 (మనం న్యూస్):** కరకగూడెం మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్ .రాజ రామ్‌ను కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అభినందనలు తెలియజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల మహిళా అధ్యక్షురాలు,చందా వెంకట రత్నమ్మ, మండల కార్యదర్శి షేక్ రఫీ,తదితరులు ఉన్నారు.

## 12న తెలంగాణ రన్ : సండ్ర



**సత్తుపల్లి టౌన్, జూన్ 9 (మనం న్యూస్):** సత్తుపల్లిలోని మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సంక్షేమ దినోత్సవం సందర్భంగా అన్ని శాఖల అధికారులతో 10 ఏళ్ల కాలంలో సత్తుపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ప్రగతిపై రివ్యూ ను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నిర్వహించారు. అనంతరం ఉత్సవాల్లో భాగంగా జూన్ 12 తారీఖు నాడు నిర్వహించనున్న తెలంగాణ రన్ కార్యక్రమం సత్తుపల్లిలోని జేవిఆర్ డిగ్రీ కళాశాల నుండి లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు, టీచర్లు, విద్యార్థిని, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు.




## సిపిఐ ప్రజాగర్జన సభకు సింగరేణి కార్మికులు తరలిరావాలి

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 9 (మనంప్రతినిధి) :** ఆదివారం రోజు ప్రకాశం స్టేడియం, కొత్తగూడెంలో జరుగే సిపిఐ బహిరంగ సభకు సింగరేణి కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని యావత్ కార్మికులను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సలహాదారులు దమ్మాలపాటి శేషయ్య కోరారు. శుక్రవారం జి.కె.ఓ.సి. మరియు పి.వి.కె. 5 ఇంక్లైన్ లలో కార్మికులను కలసి సిపిఐ ప్రజాగర్జన సభకు అధికసంఖ్యలొ సింగరేణి కార్మికులు హాజరు కావాలని కార్మికులను కోరారు. స్వంత ఇంటి పథకం, కార్మికులు నివశిస్తున్న క్వార్టర్లను వారికే స్వంతం చేయాలని లేదా 250 చ.గ. ఇండ్ల స్తలాలను కేటాయించి ఇంటి నిర్మానానికి నిధులు మంజూరు చేయాలని, తక్కువ పెన్షన్ పొందుతున్న కార్మికులకు ఆసరా పెన్షన్ మంజూరు చేసి వారిని ఆదుకోవాలని, కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించి పని భద్రత కల్పించాలని, హై పవర్ కమిటీ వేతనాలను కాంట్రాక్ట్ కార్మికులకు అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధనకై పోరాటం చేస్తున్న సిపిఐ మరియు యూనియన్ లను బలపరచాలని శేషయ్య విజ్ఞప్తి చేశారు. తదనంతరం సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభ పోస్టర్లను సింగరేణి బొగ్గు బావులవద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి జి. వీరస్వామీ, గట్టయ్య, ఎస్. నాగేశ్వర్ రావు, కుమారకృష్ణ, గుమ్మడి వీరయ్య, బండారు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్




**మధిర,జూన్9(మనం న్యూస్):** మధిర రెడ్డి గార్డెన్ నందు నిర్వహించిన సంక్షేమ దినోత్సవం వేడుకల్లో ఖమ్మం జిల్లా కలెక్టర్ వి పి గౌతం పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమధిర నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద 9000 వేల కుటుంబాలు లబ్దిపొందాయి. ఈ పథకాలు వచ్చిన తర్వాత బాల్య వివాహాలు తగ్గిపోయాయి.ఆసరా పింఛన్ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తర్వాత లబ్ధిదారుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఖమ్మం జిల్లాలో ఆసరా పెన్షన్లు కింద నలభై కోట్ల రూపాయలను ప్రతినెల ప్రభుత్వం జమ చేస్తుంది.దశాబ్దితవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శుక్రవారం3 కొత్త 3 పథకాలను ప్రారంభించారు. ఇల్లు లేని పేదవారికి ఇంటి స్థలం పట్టాలు కొరకు 2000 మంది లబ్ధిదారులకు అందజేశారు. అందులో మధిర నియోజకవర్గ పరిధిలో ఎర్రుపాలెం మండలంలో లబ్ధిదారులు ఎక్కువగా ఉన్నారు. ఇంటి స్థల లబ్ధిదారులందరకు శుభాకాంక్షలు తెలిపారు. రెండవ పథకం చేతి వృత్తుల వారికి కుమ్మరి వడ్డెర వడ్రంగి నాయి బ్రాహ్మణ రజక లాంటి వృత్తిమీద ఆధారపడే వారు తెలంగాణ ప్రభుత్వం లక్ష రూపాయల సహాయం చేస్తుంది. జూన్ 6 నుండి దరఖాస్తులకు ప్రభుత్వము పోర్టులను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంట్లో అర్హులైన వారు ప్రతి ఒక్కరూ దరఖాస్తు వచ్చాను కలెక్టర్ తెలియజేశారు. మూడవ కార్యక్రమం యాదవులకు, కురుమలకు గొర్రెల పంపిణీ కార్యక్రమం. ఈ కార్యక్రమంలో సాయంత్రం లోపు లబ్ధిదారులకు గొర్రెలు అందుతాయి. ముఖ్యమంత్రి మంచిర్యాలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు,ప్రతి పేద కుటుంబానికి లబ్ది కోరే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తా ఉన్నది కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి , జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు, విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మధిర మున్సిపల్ ఛైర్ పర్సన్ మొండితోక లతా జయకర్, ఎంపీపీ మెండెం లలిత, ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గంలోని పలు మండలాల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం!!

### వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే : ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ



**ఎర్రుపాలెం, జూన్ 9(మనం న్యూస్) :** హాత్ సే హాత్ జోడో యాత్ర లో భాగంగా శుక్రవారం బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ కమిటీల తో కలిసి జోడో యాత్ర ప్రారంభించారు . ఇంటింటికీ తిరుగుతూ రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన జోడో యాత్ర గురించి వివరిస్తూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు వెంటనే 2 లక్షలు రుణ మాఫీ,ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల ఆర్థిక సహాయం,రైతు పంటకు గిట్టుబాటు ధర,రైతుకు పెట్టుబడికి ఎకరాకు 15000 ఆర్థిక సహాయం,రూ: 500 లకే గ్యాస్ సిలిండర్ఇంకా మరిన్ని పథకాలు ఇస్తుందని ప్రజలకు తెలియజేస్తూ. బిఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారాన్ని దక్కించుకొని ప్రజల సంక్షేమాన్ని తుంగలో తొక్కారని దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని... డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని,రైతు రుణమాఫీ చేస్తామని మోసం చేశారు.అలాగే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా, ప్రభుత్వ అక్రమాలుతో నోటిఫికేషన్లు రద్దు చేస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఇకపై మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని,ప్రతి సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ నిర్వర్తిస్తుందని తెలియజేస్తూ ప్రతి ఇంటికి వెళ్ళి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు,శీలం శ్రీనివాసరెడ్డి,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు జంగా శేషిరెడ్డి నాయకులుఅనుమోలు వెంకట కృష్ణారావు,యన్నం పిచ్చిరెడ్డి,హనుమకొండ భార్గవ్,దేవరకొండ శ్రీనివాసరావు, కంచర్ల వెంకట నర్సయ్య,మల్లెల లక్ష్మణరావు,సూరంశెట్టి రాజేష్, దేవరకొండ అనిల్ కుమార్,దేవరకొండ వెంకటరత్నం, దేవరకొండ ఏడుకొండలు,తల్లపురెడ్డి రామిరెడ్డి,శీలం వెంకట రామిరెడ్డి, చేరుకుమల్లి శ్రీనివాసరావు,బలుసుపాటి బాబు, రేపుడి రత్తయ్య,ముల్లంగి దేవానందం,చెరుకుమల్లి పూర్ణయ్య చెరుకుమల్లి కృపయ్య పెసరమల్లి శివయ్య పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ



**మధిర, జూన్ 9 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ దినోత్సవం పురస్కరించుకొని లబ్ధిదారులకు రెండోసారి గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ సీఎం కేసీఆర్ శుక్రవారం దీనిలోని భాగంగా మధిర మండల పరిధిలోని ఇల్లూరు గ్రామంలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మొదటిగా ఇల్లూరు గ్రామానికి మంజూరైన ఆరు యూనిట్లు సుమారు 126 గొర్రెలను యాదవ సోదరులకు అధికారులు, మండలం మరియు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్ రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో లేనంతగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ అందిస్తున్నారని దీని ద్వారా ప్రతి వర్గంలో ఉన్న పేద ప్రజలు ఆర్థిక అభివృద్ధి చెందుతారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోటా రామారావు, ఎంపీడీవో ఎస్ కే సాలార్ సాహెబ్, ఆత్మ కమిటీ ఛైర్మన్ గుర్రం రామారావు, ఏం సి మాజీ ఛైర్మన్ చిత్తూరు నాగేశ్వరరావు, పశు వైద్యులు డాక్టర్ కృష్ణారెడ్డి, నాయకులు మెండెం వెంకయ్య, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## కుట్టు మిషన్లు వితరణ

**వైరా, జూన్ 09(మనం న్యూస్) :** వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ శ్రీధర్ గౌడ్ అద్వర్యం లో లయన్ కొమ్మినేని శివ ప్రసాద్ పుట్టినరోజు సందర్భం గా వైరా కి చెందిన రాణి కి కుట్టు మిషన్ అందించారు మరియు లయన్ యనమద్ది శ్రీను ఆర్దిక సహాయం తో వైరా కి చెందిన ఫణితి రమ్య కు కుట్టు మిషన్ అందించారు.ఈ కార్యక్రమం లో పీడీజి డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ క్లబ్ సభ్యులు ఇలా ప్రతి ఒకరు పుట్టినరోజు న పేదలకి సర్వీస్ చేయడం అభినందనీయం అని తెలియజేసారు ఈ కార్యక్రమం లో జీయంటీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు ఆర్సీ(డి ) లగడపాటి ప్రభాకరరావు క్లబ్ సెక్రటరీ తోటకూర శ్రీకాంత్ క్లబ్ ట్రెజరర్ గంగవరపు కిషన్ డాక్టర్ కృష్ణ చైతన్య డాక్టర్ రవిచంద్ర ఉంద్రు వరలక్ష్మి వుయ్యూరు రామకృష్ణ కే యనమద్ది శ్రీను గోపి పాల్గొన్నారు

# పకడ్బందీగా గ్రూప్ వన్ పరీక్షల నిర్వహణ

## – కలెక్టర్ అనుదీప్, ఎస్పీ డాక్టర్ వినీత్ జి

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 9 (మనంప్రతినిధి) :** ఎలాంటి అక్రమాలు, అవకతవకలు, మాల్ ప్రాక్టీసెస్ కు అవకాశం లేకుండా గ్రూప్ వన్ పరీక్షను పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణపై శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ఛీఫ్ సూపరింటెండెంట్లు, లైజన్, రూటు అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ విధులు నిర్వహించు అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి సంయుక్తంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు చెప్పులు వేసుకుని రావాలని, 'షూ'తో వస్తే అనుమతి లేదని చెప్పారు. ఉదయం 8 గంటల నుండి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని, ఉదయం 10.15 గంటల తదుపరి ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రాల్లోని అనుమతించరని, 10.15 గంటల తదుపరి గేట్లు మూసేస్తారని చెప్పారు. మందుగా రావడం వల్ల ఓఎంఆర్ షీట్ బబ్లింగ్ చేయడం సులభమవుతుందని చెప్పారు. పరీక్ష నిర్వహణలో చీఫ్ సూపరింటిండెంట్లు, లైజన్ అధికారుల విధులు చాలా ముఖ్యమని చెప్పారు, సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరని చెప్పారు. పరీక్షా కేంద్రంలోకి ప్రవేశించడానికి ముందు అభ్యర్థులను రెండు దశల్లో తనిఖీలు చేసేందుకు మహిళలకు, పురుషులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని చెప్పారు. అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, చివరి నిమిషం వరకు వేచి చూసి ఇబ్బందులు పడొద్దని ఆయన సూచించారు. దూర ప్రాంత అభ్యర్థులైతే ఒక రోజు ముందుగానే వచ్చి స్థానికంగా బస చేయడం మంచిదని చెప్పారు. ఓ ఎం ఆర్ షీట్ నింపే క్రమంలో తగు జాగ్రత్తలు పాటించాలని, తప్పు చేస్తే మరొకటి ఇవ్వరని పేర్కొన్నారు. ఛీఫ్ సూపరింటెంట్ల రూముల్లో తప్పని సరిగా సిసి కెమెరాలు ఉండాలని పరీక్షా కేంద్రాలు సిసి కెమేరాల పర్యవేక్షణలో ఉన్నట్లు బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. మరుగుదొడ్ల సమాచారం తెలిపే విదంగా సైన్ బోర్డు లు ఏర్పాటు చేయాలని చెప్పారు. పోలీస్ కస్టడి నుండి ప్రశ్నాపత్రాలు పరీక్షా కేంద్రాలకు తరలింపులో ఎస్కార్ట్ వాహనం ఏర్పాటు చేయాలని, పరీక్ష పూర్తి అయిన తదుపరి కూడా పటిష్ట బందోబస్తు తో రిసెప్షన్ కేంద్రానికి రావాలని చెప్పారు. గ్రూపు-1 ప్రిలిమనరీ పరీక్ష నిర్వహణలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ నియమ నిబంధనలు అభ్యర్థులు తు.చ. తప్పక పాటించాలని చెప్పారు.




అభ్యర్థులు పెన్సిల్, ఇంక్, జెల్ పెన్ వంటి వాటిని వినియోగించొద్దని, పరీక్షా కేంద్రాల్లోకి తీసుకెళ్లడానికి అనుమతి లేదనని చెప్పారు. కేవలం బ్లూ, బ్లాక్ బాల్ పాయింట్ పెన్లను మాత్రమే వాడాలని చెప్పారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. పరీక్షా కేంద్రాల్లో, డెస్కు ఏర్పాటు చేయాలని, నేలపై కూర్చొబెట్టొద్దని చెప్పారు. మంచినీరు, అత్యవసర వైద్యకేంద్రం ఏర్పాటు చేయాలని చెప్పార, అభ్యర్థులు హాల్ టికెట్తో పాటు ఏదేని గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని చెప్పారు. జిల్లాలో 8851 మంది అభ్యర్థులు పరీక్ష వ్రాసేందుకు సుజాతనగర్, కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి మరియు పాల్వంచ మండలాల్లో 22 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. దివ్యాంగులకు మొదటి ఫ్లోర్లో సీటింగ్ ఏర్పాటు చేయాలని, సైన్సు అదనంగా ఇద్దరిని అందుబాటులో ఉంచాలని చెప్పారు. సీటింగ్ కెపాసిటి ప్రతి రూములో 24 లేదా 48 ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

**నిబంధనలకు అనుగుణంగానే ఏర్పాట్లు:**

ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని చెప్పారు. పరీక్షా కేంద్రానికి 100 మీటర్లు వరకు ఎవ్వరినీ అనుమతించరని, వాహనాలు పార్కింగ్ కూడా ఉండదని చెప్పారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఎస్సైలతో పటిష్ట పర్యవేక్షణ ఉంటుందని, అనుమానితులెవరైనా ఉంటే తక్షణమే పోలీసులకు తెలియచేయాలని చెప్పారు. ఛీఫ్ సూపరింటెంట్లు, లైజన్ అధికారులకు తప్ప ఎవరికీ సెల్ఫోన్లు అనుమతి లేదని, తనిఖీ వచ్చిన అధికారులకు కూడా అనుమతి లేదని చెప్పారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన పరీక్షను విజయవంతంగా నిర్వహించి మన జిల్లాకు మంచి పేరు తేవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఛీఫ్ సూపరింటెంట్లు, లైజన్ అధికారులు, రూటు అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్ సిబఉంది.తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కో సంక్షేమ పథకం... ఒక్కొక్క ప్రభంజనం

## – కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 9 (మనం ప్రతినిధి) :** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ఒక్కొక్క సంక్షేమ పథకం ఒక్కొక్క ప్రభంజనం అని ఈ పథకాలు దేశానికి రోల్ మోడల్ గా ఉన్నాయని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక ఎన్ కె నగర్ లోని కమ్మ సేవా సత్రంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సంక్షేమ సంబరాల్లో పాల్గొని వనమా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు కావట్లేదని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు ప్రతి ఊరు, ప్రతి గడపకు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సంక్షేమ సంబరాల్లో పాల్గొని, పేదలకు ఇంటి పట్టాలను ఎమ్మెల్యే వనమా పంపిణీ చేసారు. ప్రతి ఊరికి, ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని ఎమ్మెల్యే వనమా అన్నారు.ఈ యొక్క సమావేశంలో శ్రీ వనమా రాఘవేందర్, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, ఎంపీపీ లు బాదవత్ శాంతి, బుక్య సోనా, మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్య రాంబాబు, ఆత్మ కమిటి చైర్మన్ బత్తుల వీరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, ఐసిడిఎస్ పిడి లెనీనా, కనకదుర్గ, పశువర్ధక శాఖ అధికారి పురేందర్,







తహసిల్దార్ లు వనమా కృష్ణ ప్రసాద్, నాగరాజు, శర్మ, ఎండిఓ మంగమ్మ, ఎంపిఓ సత్యనారాయణ, నాయకులు కాసుల వెంకట్, బీమా శ్రీధర్, రావి రాంబాబు, బోడ గణేష్, కౌన్సిలర్లు బండి నరసింహా, సత్యభామ, మోర రూప, లక్ష్మణ్, చారి, ఎంపీటీసీలు కొల్లు పద్మ, ఆర్తి మక్కాడ్, పరమేష్, కో ఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, జక్కుల సుందర్, దూడల బుచ్చయ్య, సర్పంచులు ధనలక్ష్మి, లలిత, మోతి, హీరాని, మంగ, హాథిరాం, రతన్ నాయక్, శారద, బిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ (సంపు) కార్యకర్తలు మరియు సెక్రటరీలు, రెవెన్యూ సిబ్బంది, పశువర్ధక శాఖ సిబ్బంది, వివిధ సంక్షో పథకాల లబ్ధిదారులు, పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి రెడ్ క్రాస్ సొసైటీ సహాయం

**భద్రాచలం,జూన్ 9(మనం న్యూస్):** పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో బుధవారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో చిరు వ్యాపారం చేసుకునే పకీరయ్య కుటుంబం ఇల్లు పూర్తిగా కాలిపోయి, కట్టుబట్టలతో రోడ్డుపై పడ్డారు.సర్వం కోల్పోయిన కుటుంబానికి రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వంటపాత్రలు, దుస్తులు, టార్ బాల్, బకెట్, నిత్యవసర వస్తువులు అందించడం జరిగింది. రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం శాఖ బాధ్యులు డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు, రాజారెడ్డి, సూర్యనారాయణ ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు ఎం బి నర్సారెడ్డి,బి.వెంకటరెడ్డి,ఆదినారాయణలు అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ఫకీరయ్య కుటుంబానికి సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, స్థానిక సభ్యులు విజయ ప్రకృతమ్మ తదితరులు పాల్గొన్నారు..




# విలేజ్ బస్ ఆఫీసర్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వనమా

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 9 (మనంప్రతినిధి) :** వినూత్న కార్యక్రమాలు చేపడుతూ సిఎం కేసీఆర్ టిఎస్ఆర్టిసిని ప్రజలకు చేరువ చేస్తున్నారని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం బస్టాండ్ లో విలేజ్ బస్ ఆఫీసర్ కార్యక్రమాన్ని ప్రారంభించిన కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఉద్యోగులకు ఐడెంటిటీ కార్డులను, బ్యాగులను అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ, టిఎస్ఆర్టిసి సంస్థ అభివృద్ధి కోసం కార్మికులు నిరంతరం కృషి చేస్తున్నారని, కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో తోడ్పాటు అందిస్తున్నారని వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర చంద్రశేఖర రావు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, కొత్తగూడెం డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు, ఎస్ టి ఐ సంజన రాణి, ఎంసి జి ఎన్ రెడ్డి, టి 13 నాగేశ్వరరావు, నాయకులు కాసుల వెంకట్, ఎంఎ రజాక్, రాజు గౌడ్, కుమార్, తోగర్ రాజశేఖర్, సందీప్ మరియు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు, ప్రయాణికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వనమా

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 9 (మనంప్రతినిధి) :** గొల్ల, కురుమలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే సిఎం కేసీఆర్ లక్ష్యంగా పనిచేస్తున్నారని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు తెలిపారు. చుంచుపల్లి మండలం ఎన్ కె నగర్ గ్రామపంచాయతీలోని కమ్మ సేవ సంఘంలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి, లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లను కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, ఎంపీపీ లు బాదవత్ శాంతి, బుఖ్యా సోనా, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్య రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, కౌన్సిలర్లు, ఎంపీటీసీ లు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, డైరెక్టర్లు, బిఆర్ఎస్ నాయకులు కాసుల వెంకట్, మరియు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పశుసంవర్ధక శాఖ అధికారులు, గొర్రెల పెంపకం లబ్ధిదారులు పాల్గొన్నారు.



# అక్రమ మట్టి తవ్వకాలకు బ్రేక్



**ములకలపల్లి, జూన్ 9(మనం న్యూస్):** మండల పరిధిలోని సత్యంపేట శివారులో ప్రత్యేకంగా క్వారీ ఏర్పాటు చేసి 70 జెసిబి చైన్ మిషన్ తో అక్రమ మట్టి తవ్వకాలు చేపడుతున్న 7ట్రాక్టర్లను జెసిబి ని ములకలపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో అక్రమ మట్టి తవ్వకాలకు బ్రేక్ పడింది.

# ఘనంగా సంక్షేమ సంబరాలు

## వేడుకలలో పాల్గొన్న ఎంఎల్ఏ బానోత్ హరి ప్రియ నాయక్





**ఇల్లందు, జూన్ 9(మనం న్యూస్) :** ఇల్లందు పట్టణంలో నీ వ్యవసాయ మార్కెట్ నందు జరిగిన తెలంగాణ సంక్షేమ సంబరాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదేండ్లలో సబ్బండ వర్ణాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నదన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఘనత సిఎం కేసీఆర్‌దన్నారు. తెలంగాణ రాక ముందు వచ్చాక పరిస్థితులను ప్రజలు గమనించాలని కోరారు. రాష్ట్రంలో 24గంటల కరెంటు అందిస్తున్న ఏకైక సిఎం కేసీఆర్ రేనన్నారు. ఆనాటి ఆంధ్ర ప్రాలకులు కుట్ర పూరితంగా మన ప్రాంత నిధులు.మళ్లించుకున్నారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి గా కేసీఆర్. రావడం మన అదృష్టమని అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో ప్రతి గ్రామం అన్ని విధాలా అభివృద్ధిలో ఉరకలు పెడుతున్నాయన్నారు. కరోనా వల్ల ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాల అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దన్నారు.

**గొల్ల కురుమలు ఆర్థికంగా ఎదగాలి**

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో రెండో వ విడత గొర్రెల పంపిణీ ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. యాదవుల సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని , వారికోసం మేకలు గొర్లు సబ్సిడీ పథకాన్ని అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎంఎల్ఏ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా పరిషత్ చైర్పర్సన్ కుమారి ఆంగోత్ బిందు, జిల్లా సంక్షేమ అధికారి సబిత, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, జిల్లా అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు, ఇల్లందు తాసిల్దార్ కృష్ణవేణి, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ అంకుశవాలి, డిసిసిబి డైరెక్టర్ జనం కోటేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లాల్ సింగ్, ఆత్మ కమిటీ చైర్మన్ బావుసింగ్ వివిధ మండలాల అధ్యక్షులు, వివిధ మండలాల ఎమ్మార్వోలు, మున్సిపల్ పాలకవర్గం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు...

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

## తెలంగాణ ఏర్పాటుతోనే గ్రామాలు సుభిక్షం
## సంక్షేమ సంబరాలతో ఎమ్మెల్యే కందాళ, ఎమ్మెల్సీ తాత



**ఖమ్మం రూరల్, జూన్ 9(మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అవలు చేస్తున్న సంక్షేవు పథకాల్లోనూ ప్రజల్లోకి తీసుకువెళ్లాలి ఎమ్మెల్యే కందల ఉపేందర్ రెడ్డి బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం రూరల్ మండలం పోలేపల్లిలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సంక్షేవు సంబరాలను తాసిల్దార్ సుమ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఎమ్మెల్సీ తాత మధు సుధన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వూట్లాడుతూ ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రతి పథకం లబ్ధిదారులకు తప్పకుండా అందుతుంది కానీ ఏ ఒక్కరికి ఒక్క రూపాయి లంచం ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు ఒకవేళ ఆశతో ఎవరికైనా లంచం ఇస్తే రావాల్సిన లబ్ధి చేకూరుతుంది ఇచ్చిన తీసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు సూచించారు పాలేరు నియోజకవర్గం లో సుమారు 40 వేల మందికి ఆసరా పింఛన్లు అందుతున్నాయి అన్నారు... అంతేకాకుండా తను 10వేలమందికి సీఎం రిలీఫ్ ఫండ్ 13వేల మందికి కళ్యాణ లక్ష్మి అందజేసి వారి జీవితాల్లో వెలుగులు నింపనున్నారు ప్రభుత్వం నుంచి రావాల్సినంత ప్రతి పథకం అర్హులకు రాజకీయాలకు అతీతంగా అందుతున్నాయి అన్నారు వీటితో పాటు తన సొంత నిధులను వేచించి చనిపోయిన ఒక కుటుంబానికి 10,000 చొప్పున 10000 కుటుంబాలకు అందించనున్నారు. 400 గుడి నిర్మాణాల కోసం అడిగిన ప్రతి సామాజిక వర్గానికి లక్షల్లో దాతగా సహాయం అందించారు అన్నారు. దయచేసి ఈ మధ్య కొంతమంది పథకాలు అందుకుంటే మా తప్పుగా మినహా మాట్లాడుతున్నారు అది కరెక్ట్ కాదని ఇంట్లో కుమారుడికి ఉద్యోగం ప్రభుత్వ నిబంధనలు మేరకు అందడం లేదన్నారు ఉద్యోగం ఉన్న కుమారుడు కి తల్లిదండ్రులకు ఫినిషింగ్ అందడం లేదని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళినట్టు తెలిపారు తప్పకుండా దీనిపై త్వరలో నిర్ణయం వస్తుందన్నారు. ఎమ్మెల్సీ తాత మధుసూదన్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాతనే గ్రామాలు సుభిక్షంగా ఉన్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలు అధికారులు అడగకుండా కోసం మంచి తిరుమలాయపాలెం మండలాలను కేంద్ర ప్రభుత్వం కరువు పీడిత ప్రాంతాలకు గుర్తించేది అన్నారు అలాంటిది ఇప్పుడు ప్రతి ఇంట్లో నీళ్లు నిండు కొండల ఉన్నాయన్నారు స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన ఏ పైర్వేది లేకుండా అధికారులు ఇంటింటికి తిరిగి లబ్ధిదారులను గుర్తించి పథకాలను ఇస్తుందన్నారు రాష్ట్ర వ్యాప్తంగా 45 లక్షల మందికి ఆసరా పెన్షన్లు అందిస్తుంది అన్నట్లు పేర్కొన్నారు కంటి వెలుగు ద్వారా కంటి పరీక్షలు చేపించే సీఎం కేసీఆర్ ప్రజల కండ్లకు వెలుబడును అయ్యారు మిషన్ కాకతీయతో నేడు చెరువులు మెత్తటి దుమ్ములతో నిండుకుండల పాలేరు నియోజకవర్గంలో ఉన్నాయన్నారు... ఇలా చెప్పుకుంటూ పోతే ఈ తొమ్మిది సంవత్సరాలు కాలంలో అనేక మచ్చ తునకలుగా ఉన్నాయన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు గొర్రెలు జీవో నెంబర్ 58 59 మంజూరైన పట్టాలు కుల వృత్తులకు మంజూరైన బీసీ బంధు చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో జాయింట్ అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ ఎంపీపీ బెల్లం బానోత్ శ్రీనివాస్ బోడమంగళ జడ్పిటిసి ఎండపల్లి వరప్రసాద్ ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరు శేఖర్ విఆర్ఎస్ మండల అధ్యక్షులు బెల్లం వేణు సొసైటీ చైర్మన్ లక్ష్మణ్ నాయక్ చైర్మన్ మట్ట వెంకటేశ్వర్లు నాలుగు మండలాల తాసిల్దారులు ఎంపీడీవోలు ఏపీఎంలు సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు...

# వేల కోట్ల రూపాయలతో ప్రజా సంక్షేమం

## అశ్వారావుపేట నియోజకవర్గానికి సుమారు 1000కోట్లు



**దమ్మపేట, జూన్ 9(మనం న్యూస్):** వేలకోట్ల రూపాయలతో ప్రజా సంక్షేమం జరుగుతుందని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. ముందుగా దమ్మపేట మండలం మారప్పగూడెం (గ్రామం)లో యాధాల వారి వివాహ వేడుకలో పాల్గొన్నారు.అనంతరం జమేదార్ బంజర్(గ్రామం)లో శుభకార్యాల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత దమ్మపేట మండల కేంద్రంలో శ్రీమూర్తులు ఆహ్వాన మేరకు వారి నూతన ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. పసుమర్తి సత్యనారాయణ ఆహ్వానం మేరకు వారి నూతన ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. దమ్మపేట మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరిగిన తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాల సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండోవ విడత గొర్రెలను పంపిణీ చేశారు. మొదటి విడత లో సుమారు 3711 యూనిట్లు పంపిణీ జరిగింది..రెండోవ విడత లో 1480 యూనిట్లు చేయడం జరుగుతుంది. నెలకి పెన్షన్ లు 5కోట్ల 50లక్షలు ఇవ్వడం జరుగుతుంది. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా నేటికీ 57కోట్లు ... రైతు బంధు రైతు భీమా 500కోట్లు ఇస్తున్నట్లు తెలిపారు.

# నూతన వధువును ఆశీర్వదించిన సోయం.వీరభద్రం



**దమ్మపేట, జూన్ 9(మనం న్యూస్) :** దమ్మపేట మండలం జెమెందర్ బంజర్ గ్రామం లో కుంజా సూరి బాబు -పార్వతి దంపతుల కుమార్తె కుంజా కల్యాణి వివాహానికి వైయస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు సోయం.వీరభద్రం హాజరు అయ్యి నూతన వస్త్రాలు సమర్పించి, నిండు మనసు తో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుంజా సూరి బాబు, జె.ఎ.సి అధ్యక్షుడు బండారు.సూర్యనారాయణ, రమణ, సోయం.ప్రసాద్, జోనుబోయిన.సుబ్బారావు, వాడే.నరసింహారావు, వాడే.వీరాస్వామి తధితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పోరాట ఫలితమే పేదలకు ఇండ్ల స్థలాల పంపిణీ

## సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను



**తిరుమలాయపాలెం, జూన్ 9 (మనం న్యూస్) :** తిరువులాయపాలెం మండల కేంద్రంలో గత 20 సంవత్సరాల క్రితం పేదలకు ఇండ్ల స్థలాలు కావాలని సిపిఎం నాయకత్వం అనేక పోరాటాలు చేసి ఏడెకరాల ప్రభుత్వ స్థలాన్ని కొనుగోలు చేసే వరకు పోరాటం చేసి సాధించామని, అదే స్థానంలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని చేసిన పోరాటాల ఫలితంగా ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిందని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను తెలిపారు. ఇంకా స్థలాలు రాని పేదల కోసం ఖాళీ స్థలంలో పక్క ఇండ్లు నిర్మించాలని పోరాటాలు నిర్వహించి పేదలకు అండగా ఉంటామని తెలిపారు.

# స్వర్గీయ కొండ మీది వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన మాధవీ రెడ్డి



**తిరుమలాయపాలెం, జూన్ 8 (మనం న్యూస్) :** పాలేరు నియోజకవర్గం తిరమలాయపాలెం మండలం పిండిపోలు గ్రామానికి చెందిన కొండమీది వెంకన్న కొన్ని రోజుల క్రితం వడదెబ్బ తో మృత్యువాత పడ్డారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి పిండిపోలు గ్రామం లోని స్వర్గీయ వెంకన్న ఇంటికి వెళ్లి వారికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుబూతిని తెలిపారు. మాధవీ రెడ్డి వెంట తిరమలాయపాలెం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు చా మకూరి శ్రీనివాస్, రావూరి యాకయ్య, చామకూరి నరసయ్య టెంకటి నాగేశ్వరరావు కూసుమంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారు పల్లి శ్రీనివాస రావు, కూసుమంచి మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు బత్తుల అంజయ్య ఉన్నారు

# సంక్షేమ రంగంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్

## 60 వేల కోట్లతో సంక్షేమ పథకాలు అమలు

## తొర్రూరు లో 45 మంది జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొర్రూరు, జూన్ 9( మనం న్యూస్) :**ప్రతి ఇంట్లో సంక్షేమం, ప్రతి ముఖంలో సంతోషం చూడాలన్న సంకల్పంతోనే సీఎం కేసీఆర్ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలతో పాటు సంక్షేమ పథకాలను కూడా అమలు చేస్తూ ప్రజల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సబండ వర్గాలకు సరిపోయే విధంగా వారి అభివృద్ధిలో భాగమవుతూ అనేక పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయని వాటి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరగడమే కాకుండా అభివృద్ధి కూడా జరుగుతున్నదని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సంక్షేమ ఉత్సవాలు పాలకుర్తి నియోజకవర్గం లో ఘనంగా జరిగాయి. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటి0చారు. తెలంగాణ సంక్షేమ రంగంలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్యం చేశారు. వరంగల్ జిల్లా, పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి, తొర్రూరు, పాలకుర్తి కేంద్రాల్లో లో తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబురాలు జరిగాయి. రాయపర్తి లో రాయపర్తి మండలం, తొర్రూరులో తొర్రూరు పెద్ద వంగర మండలాలకు, పాలకుర్తిలో పాలకుర్తి కొడకండ్ల, దేవరుప్పుల మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ చేశారు. ఆయాచోట్ల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, గొర్రెల పంపిణీ, బీసీ కులాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం కు సంబంధించిన చెక్కులను మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. అలాగే తొర్రూరు లో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టాలు అందచేశారు.ఈ కార్యక్రమాల్లో ఆయా జిల్లాల కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, ఛీటఛీా లు, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం సీఎం కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమాలను సమంగా అమలు చేస్తూ, రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా మార్చింది అన్నారు. మన రాష్ట్రం, నియోజకవర్గం లో అమలు అవుతున్నన్ని పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ, ఆయా పథకాలను ప్రజలకు వివరించారు.ప్రతి ఇంట్లో సంక్షేమం... ప్రతి ముఖంలో సంతోషం చూడాలన్నదే సీఎం కెసిఆర్ గారి లక్ష్యం. తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలు మన రాష్ట్ర ప్రగతికి గుర్తులు. తెలంగాణ రాష్ట్రం వచ్చాకే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు వస్తున్నాయి. సీఎం కెసిఆర్ గారికి అభివృద్ధి, సంక్షేమం రెండు రెండు కళ్ళు. ఒక బండికి రెండు ఎడ్ల లాగా, అభివృద్ధి, సంక్షేమాలను సీఎం గారు సమానంగా నడిపిస్తున్నారు. అని మంత్రి తెలిపారు.

# తెలంగాణ రన్‌ను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలిః కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్ జూన్,09(మనం న్యూస్):** జిల్లాలో 12వ తేదీ న నిర్వహించే తెలంగాణ రన్ కార్యక్రమాన్ని పోలీస్ శాఖ జిల్లా అధికారులు సమన్వయంతో విజయవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 12వ తేదీన నిర్వహించే తెలంగాణ రన్ కార్యక్రమం ఏర్పాట్లను జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ తో కలిసి పోలీస్ శాఖ అధికారులు జిల్లా అధికారులు తో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబాబాద్ లో ఎన్టీఆర్ స్టేడియం నుండి మరిపెడలో కార్గిల్ సెంటర్ నుండి తెలంగాణ రన్ కార్యక్రమాలను ప్రారంభించాలన్నారు 2కే రన్ చేపట్టాలన్నారు రన్ లో పాల్గొనే వారికి ఉత్సాహం అందించేలా డీజేలు ఏర్పాటు చేయాలన్నారు.ఉదయం 6 గంటలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని జిల్లా యువజన క్రీడల అధికారి పర్యవేక్షణ చేపట్టాలన్నారు. మున్సిపాలిటీ అధికారులు సహకరించాలన్నారు బెలూన్స్ ఎగరవేసి పండగ వాతావరణాన్ని కల్పించాలన్నారు. క్రీడల అసోసియేషన్స్ తమ బ్యానర్లతో క్రీడాకారులు పాల్గొనాలని సూచించారు డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు ర్యాలీలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని అదేవిధంగా 108 వాహనం సిద్ధంగా ఉంచుకోవాలని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టుకోవాలన్నారు నియోజకవర్గ స్థాయిలో జరిగే ఈ టూకే రన్ కార్యక్రమంలో జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులు డివిజన్ అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ చెన్నయ్య ఆర్డీవో కొమరయ్య డిఆర్డిఏ పిడి సన్యాసయ్య విద్యాశాఖ అధికారి రామారావు మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి జిల్లా యువజన క్రీడల అధికారి అనిల్ పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో నూతన దంపతులు మృతి



**మరిపెడ, జూన్ 09(మనం న్యూస్):** ఇసుక లారీ, బైకు ఢీకొన్న ప్రమాదంలో నూతన దంపతులు మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచెర్ల శివారులో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని పూల బజారుకు చెందిన గోగునాథ్ సునీత, గోపి దంపతుల కుమార్తె అంజలి( 25), తునగర్ నారాయణ(27) తో మూడు నెలల క్రింద వివాహం జరిగింది. నారాయణ హైదరాబాదులోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేసుకుంటూ, జీవనం కొనసాగించేవాడు. ఈ క్రమంలోనే నారాయణ అంజలి దంపతులు శుక్రవారం ఉదయం ద్విచక్ర వాహనంపై మరిపెడ బంగ్లాకు వస్తున్న క్రమంలో తానంచెర్ల గ్రామపంచాయతీ పరిధిలోని పెట్రోల్ పంపు సమీపంలోకి రాగానే ఇసుక లారీ ఎదురుగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో దంపతులు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మృతురాలు తండ్రి గోపి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు మరిపెడ ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

# మనం మహబూబాబాద్

## సస్పెన్షన్ ఎత్తివేత–సభ్యత్వ పునరుద్ధరణ



**తొర్రూరు, జూన్9 (మనం న్యూస్ ) :** టీపీటీఎఫ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూరం ఉపేందర్ రెడ్డి పై దంతాలపల్లి మండల శాఖ, మహబూబాబాద్ జిల్లా శాఖలు తీసుకున్న సభ్యత్వ రద్దు నిర్ణయాన్ని రద్దు చేస్తూ సభ్యత్వాన్ని పునరుద్ధ రించినట్టు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ తెలిపారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు సంఘం పట్ల అంకితభావం కలిగిన కార్యకర్త ఉపేందర్ రెడ్డి అని, అందుకే ఈ రోజు ముప్పారం కలాన్ పాఠశాలలో ఆయన సభ్యత్వం పునరిద్ధరించామన్నారు. ఈ కార్యాక్రమంలో సీనియర్ సభ్యులు బానోతు. రవీందర్, కె.హేమలత, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.సభ్యత్వం పునరుద్ధరించినందుకు రాష్ట్ర కమిటీకి ఉపేందర్ రెడ్డి ధాన్యావాదాలు తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య : ఎంఇఓ

**బయ్యారం, జూన్ 9(మనం న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యాధికారి బి. పూల్ చంద్ అన్నారు. శుక్రవారం నాడు మండల కేంద్రము లో బడి బాట కార్యక్రమం లో భాగంగా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎన్నో సౌకర్యాలు కల్పించిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్ లు, రెండు జతల ఏక రూప దుస్తులను అందించడమే కాక విద్యార్థుల కొరకు పౌష్టికాహారాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. బాలోకొన్నత పాఠశాల ప్రధానోధ్యాయురాలు బి. విజయకుమారి మాట్లాడుతూ బాలికలకు అన్నీ రకాల సౌకర్యాలను కల్పించడం తో పాటు వారి రక్షణ చర్యలు కూడా తీసుకుంటుందని అందులో భాగంగా మార్షల్ ఆరట్స్ ను సైతం నేర్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నతి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలికోన్నత పాఠశాల ఎస్ ఎం సి చైర్మన్ నాయిని శ్రీనివాస రెడ్డి, బాలుర ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాల, యూ పి ఎస్ రంగాపురం పాఠశాల ల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా చెరువు పండుగ ఉత్సవాలు



**కురవి, జూన్ 09 (మనం న్యూస్):** కురవి మండలం స్టేషన్ గుండ్రాతి మడుగు గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ బలపాల పి హెచ్ సి డాక్టర్ కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాలతియా లాలు సర్పంచ్, ఉప సర్పంచ్ లావణ్య, కురవి మండల సోషల్ మీడియా కన్వీనర్ మాలోత్ సూర్య నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షుడు వీరన్న,సెక్రెటరీ శ్రీనివాస్, వార్డు మెంబర్ రాజా,లోక్య,కృష్ణ, గ్రామ ముఖ్య నాయకులు బోయపోతుల సోమయ్య,వీరోజు స్వామి,అంగన్వాడీ టీచర్ ఓదెమ్మ,డీలర్ జ్యోతి, సి ఎ కల్పన, యూత్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పేద రైతులకు లేగ దూడలు పంపిణీ

## – తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్



**తొర్రూరు, జూన్ 9( మనం న్యూస్):** పేద రైతులకు లేగ దూడలను పంపిణీ చేసినట్లు తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ తెలిపారు. శ్రీ సోమేశ్వర గోసంరక్షణ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని జీకే తండాలో పది మంది పేద రైతులకు లేగ దూడలను తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులకు లేగ దూడలు వ్యవసాయంలో ఎంతో ఉపయోగపడతాయని, వ్యవసాయంలో లేగ దూడలను కొనలేని పేద రైతులకు గోశాల ద్వారా ఉచితంగా అందజేయడం జరుగుతుందని సూచించారు. గోవులను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, గోవు పేడ, మూత్రంతో సహజ సిద్ధమైన ఎరువును తయారు చేసుకొని వీటిని పంట,దుక్కిల్లో పోసుకున్నట్లయితే రైతులకు మంచి పంట దిగుబడి పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో పశుగ్రాసం నీటి కొరత తీవ్రంగా ఉన్నందున గోశాలకు ఉచితంగా పశుగ్రాసం నీరు అందించుటకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి పార్టీ నుంచి కనీసం ఐదు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లను గోరక్షకులకు కేటాయించాలని, తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ కోట నుండి గోరక్షకులకు ఎమ్మెల్సీగా నియమించాలని కోరారు. తెలంగాణ గోశాల రాష్ట్ర అధ్యక్షుడు గాడిపెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ...రాబోయే రోజుల్లో బక్రీద్ పండుగ ఉన్నందున పశువులను కాళేబారాలకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పశువులను తరలించినట్లు కనపడితే స్థానిక గోశాలకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారికి తగిన ప్రోత్సాహం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోశాల అధ్యక్షుడు అజ్మీర సంతోష్, సర్పంచ్ భానోత్ అచ్చమ్మ సోమ్లా నాయక్ మరియు రైతులు పాల్గొన్నారు.

# టీచర్స్ సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటాలు

## – ఎస్టీయు జిల్లా అధ్యక్షులు సుధాకర చారి



**తొర్రూరు, జూన్ 9 (మనం న్యూస్) :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్ టి యూ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకర చారీ అన్నారు. ఎస్టీయు 76వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో స్థానిక హైస్కూల్లో ఎస్టీయు జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకరచారి మాట్లాడుతూ ప్రస్తుత పిఆర్సి గడువు జూన్ లో ముగియనుందని, కొత్త పిఆర్సి ఈ ఏడాది జులై 1 నుంచి అమలు కావాల్సి ఉందన్నారు. దానికోసం నేటికీ కమిటీ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. 317 జీవో తో తలెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు రావలసిన 33 నెలల ఏరియల్ నేటికీ విడుదల చేయకపోవడం సరికాదన్నారు. గ్రేడ్-2 పండితులు, పీఈటీల పదోన్నతుల న్యాయమైన చిక్కులను తొలగించేందుకు ప్రభుత్వం కృషి చేయాలి అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఎస్టీయు దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, ప్రధాన కార్యదర్శి అసోసియేట్ అధ్యక్షుడు యాకయ్య, జిల్లా కార్యదర్శి చంద్రమౌళి, నాయకులు రమేష్, హరికృష్ణ చారి, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, వెంకన్న పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న అక్రమార్కులు

## విలువైన తెల్లరాయిని లారీలో తరలిస్తుండగా పట్టుకున్న పోలీసులు



**గార్ల, జూన్ 09(మనం న్యూస్):** ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతు అక్రమంగా తెల్లరాయిని తరలిస్తున్న అక్రమార్కులను గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న పట్టుకున్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్ఐ వెంకన్న మాట్లాడుతూ పెట్రోలింగ్ లో భాగంగా ఉదయం ఐదున్నర గంటల సమయంలో పుల్లూరు గ్రామ సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గుగులోత్ భీమా దేవల్ల వెంకట గురువులు దేవల్ల వెంకటేశ్వరరావు ముగ్గురు కలిసి ప్రభుత్వ అనుమతి లేకుండా కొట్య నాయక్ తండ సమీపంలో గల తెల్లరాయి గుట్ట నుండి సుమారు 80 వేల విలువగల 20 టన్నుల ఖనిజరాయిని దొంగతనంగా లారీలో లోడ్ చేసుకొని అక్రమంగా రవాణా చేస్తుండగా ముగ్గురు వ్యక్తులను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్ఐ వెంకన్న తెలిపారు.గుగులోత్ భీమా దేవల్ల వెంకటగురువులు దేవల్ల వెంకటేశ్వర్లు మీద కేసు నమోదు చేసి లారీని సీజ్ చేసినట్లు ఎస్ఐ బానోత్ వెంకన్న తెలిపారు.అక్రమ మార్గంలో డబ్బు సంపాదించుటకు ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ ఎవరన్న అక్రమాలకు పాల్పడితే వారి శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెంకన్న హెచ్చరించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్ట



**బయ్యారం, జూన్ 9(మనం న్యూస్):** బయ్యారం మండల కేంద్రం శివారున కొలువై ఉన్న శ్రీ కంఠ మహేశ్వర స్వామి వారికి గౌడ కులస్థులు, ఆడబిడ్డలు అత్యంత వైభవంగా జలాభికం శుక్రవారం నాడు నిర్వహించారు. తొలుత బయ్యారం సంత రోడ్డులో నెలకొల్పిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఘనంగా ప్రతిష్టించారు. అనంతరం గౌడ ఆడబిడ్డలు జలబిందెల తో వెంట రాగా యువకులు భారీ ప్రదర్శన గా బయలు దేరి శ్రీ కంఠమహేశ్వర స్వామి వారు ఆలయానికి చేరుకుని అత్యంత భక్తి శ్రద్ధలతో తో జలాభిషేకం నిర్వహించారు. మండే ఎండను సైతం లెక్క చేయకుండా పిల్లలు వృద్ధులు మహిళలు సైతం ఐక్యమత్యం తో వేడుకలను జరుపుకున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంఎల్ఏ రెడ్యానాయక్



**కురవి, జూన్ 09 (మనం న్యూస్) :** నూతన వధూవరులను డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత శాసనసభ్యులు డి ఎస్ రెడ్యానాయక్, యువజన నాయకులుడి ఎస్ రవిచంద్ర,బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి ఆశీర్వదించారు. శుక్రవారం కురవి మండల కేంద్రము ఓం పంక్షన్ హాల్ లో తిర్మలాపురం వాసి బొమ్మ గాని నారాయణ -స్నేహలత ల కుమారుడు భరత్ -రజని ల వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్, సీనియర్ పాత్రికేయులు సిహెచ్ శ్రీనివాస్,బి సి సెల్ కురవి మండల అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీశైలం యాదవ్,ఉప సర్పంచ్ కల్లెపు సుధాకర్ , కల్లెపు శ్రీనివాస్,యూత్ నాయకులు కల్లెపు పవన్, కల్లెపు కృష్ణ,తదితరులు పాల్గొన్నారు..

# రాజోలు లో ఉత్సాహభరితంగా బడి బాట



**కురవి జూన్ 09 (మనం న్యూస్) :** కురవి మండలం రాజోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన విద్యార్థులను చేర్పించుటకు నిర్వహిస్తున్న బడి బాట కార్యక్రమంలో శుక్రవారం మరిపెడ డివిజన్ అత్మ ఛైర్మన్ తోట లాలయ్య పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలలోనే ఉన్నతమైన బోధన, నాణ్యమైన విద్య లభిస్తున్నదని.. ప్రభుత్వ ఉపాధ్యాయులు చాలా అనుభవం ఉండి ఉన్నత విద్యావంతులని, గ్రామస్థులు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా ఎటువంటి పీజు లేకుండా నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి పిల్లల మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చెప్పారు...ఈ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాంకుడోతు.బాలాజీ, ఉపాధ్యాయులు రవీందర్, శ్రీనివాస్, భాస్కర్, రవికుమార్, వీరభద్రము, శ్రీరాములు,మహేష్, సునీల్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్షేమ సంబురాలు



**మరిపెడ, జూన్ 09(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆడిటోరియంలో డోర్నకల్ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన తెలంగాణ సంక్షేమ సంబురాలు కార్యక్రమంలో డోర్నకల్ శాసనసభ్యులు డి.ఎస్ రెడ్యా నాయక్, జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. అనంతరం నియోజకవర్గంలోనీ ఆయా మండలాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబు, జెడ్పిటిసి శారద రవీందర్, మునిసిపల్ చైర్మన్ సింధూర, మాజీ ఎంపీపీ వెంకన్న ,వైస్ ఎంపీపీ అశోక్ రెడ్డి,మాజీ ఒడిసిఎమ్మెస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, నియోజకవర్గంలోని ఆయా మండలాల ఎంపీపీ జడ్పిటిసిలు ఎంపీడీవోలు ఎమ్మార్వోలు,తదితరులు పాల్గొన్నారు.

# గంగాభవాని ఆలయ నిర్మాణానికి భూమి పూజ



**పెద్దవంగర, జూన్ 9, (మనం న్యూస్) :** యాదవుల కులదైవం గంగాభవాని ఆలయ నిర్మాణానికి యాదవ సొసైటీ నాయకులు శంకుస్థాపన చేశారు, శుక్రవారం రోజున మండల కేంద్రంలో ఉన్న పెద్దచెరువు గట్టు దగ్గర యాదవుల ఆరాధ్య దైవం గంగ భవాని దేవత ఆలయ నిర్మాణానికి యాదవ సొసైటీ సంఘం అధ్యక్షులు కుమారస్వామితో కలిసి సొసైటీ ప్రధాన కార్యదర్శి కందుల బుచ్చన్న కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా కందుల బుచ్చన్న మాట్లాడుతూ గంగాభవాని ఆలయాన్ని త్వరలో నిర్మాణం పూర్తి చేసి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, యాదవ సొసైటీ సభ్యులు యాకయ్య, శ్రీనివాస్, కొమురయ్య, లింగయ్య, రవి, సారయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.